గోలకొండ దిన పత్రిక

చందా వివరాలు

	స్థానికం	జిల్లాలు
సంవత్సరం చందా	25-0-0,	30-0-0
ఆరు మాసములు	13-0-0	15-8-0
మూడు మాసములు	7-0-0,	8-0-0
విడి పత్రిక	0-8-0,	

మే నే జ ర్

గో ల కొం డ ప త్రి క

RegdNO N45 M 3813

విడి ప్రతిక 0-1-4

గోలకొండ పత్రిక

తెలంగాణమునుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

గోలకొండ వార ప త్రిక

చందా వివరాలు

	రు.
సంవత్సరం	9-0-0
ఆరు మాసములు	5-0-0

వివరములకు :- మేనేజరు గోలకొండపత్రిక

సంపుటము 3 | హయిద్రాబాదు, దక్కన్ శా. శ. ౧౮౭౨ వికృతినామ సం॥ జ్యేష్ఠ బ॥ ౧౫ [15-6-50] రువారము | సంచిక 193

"ప్రజాబలాన్ని ప్రతిఘటించుశక్తి ప్రపంచంలో లేదు"

నేషనల్ కాన్ఫరెన్సు సేవకులకు కాశ్మీర్ ప్రధాని పునరుద్ఘాటన

శ్రీనగర్, జూన్ 14

"ముఖ్య విషయాల నుండి మీ దృష్టి అల్ప విషయాలమీదకు ప్రసరింపనీయకుండా మీదేశాన్ని అది ప్రస్తుతం యెదుర్కొంటున్న అపాయాలనుండి రక్షించటం మీ ప్రథమ కర్తవ్యం. దానికి మీరందరూ నిశ్చయంగా సోదరభావంతో పెట్టని గోడలా తయారు కావాలి." అని జమ్మూ-కాశ్మీరల ప్రధాని షేఖ్ మహమ్మద్ అబ్దుల్లా జిల్లా కాంగ్రెస్ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజ నుద్బోధించాడు.

ప్రజ ఏకంగా ఉంటే ఏశక్తీ దాన్ని కదలించలేదనీ, అది కాశ్మీరీ వారి శేశక్తి ఉద్ధరించలేదనీ కూడా ప్రధాని అసందర్భంలో స్పష్టీకరించాడు.

"మీపంథ యొక్క గౌరవాన్ని కాపాడండి. మన దేశాన్ని అభివృద్ధి పథంలో శోభాయమానంగా తయారు చేయటమే మన ఆశయం. మీరందరూ సమైక్యంగా ప్రవర్తిస్తే ఆశయం సిద్ధిస్తుంది" అని కాశ్మీర్ ప్రధాని వారిని హెచ్చరించాడు.

అనంతరం కాశ్మీర్ ఉపప్రధాని బక్షీ గులాంమహమ్మద్ మాట్లాడుతూ "కాశ్మీరం కాశ్మీరీయులదేనని, దాని భవిష్యత్తును వారే నిర్ణయించుకుంటారనీ, ఆ విధమైన వారి జన్మహక్కును ఏ రాజకీయ తంత్రమూ, న్యాయసూత్రమూ కాదనలేదనీ పునరుద్ఘాటించాడు.

బొంబాయిలో తీవ్రనిరుద్యోగసమస్య

ఎమ్. ఎ. ఎల్. ఎల్. బి. కూడా 60 రూపాయిల గుమాస్తాగిరికి తయారౌతున్నట్లు వార్తలు

బొంబాయి, జూన్ 14.

బొంబాయిరాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రరూపందాల్చిందని అధికార వర్గాల్లో తెలుస్తోంది. కళాశాలలనుంచీ విశ్వవిద్యాలయ కేంద్రాలనుంచీ బయలుబడిన వారందరితోపాటు ప్రభుత్వోద్యోగాలనుంచి సూచనంగాతొలగింపబడిన వారుకూడా ఉద్యోగాలకై వెదుకులాడుతున్నారు.

తొలిగించబడినవారుద్యోగసమస్య తెరిగిపోయింది" అనిబొంబాయి ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి శాఖాధికారి ఒకరు తెలుపుతూ, ఎమ్. ఎ. ఎల్. ఎల్. బి. స్వాధ్యయనవారుకూడా 60 రూపాయిల గుమాస్తాగిరికి దరఖాస్తులు పెడుతున్నారని తెలిపారు.

ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజివారు తమ శక్తిలో ఉన్నపాయం అంతాచేస్తున్న ఎక్కువ యోగ్యతగల తీరేటట్లు కనబడటంలేదని తెలుస్తోంది.

ఈ నెలలో ఉద్యోగాలకై ప్రైవేటుసంస్థలో చేర్చనవారు చేయించుకున్నవారిసంఖ్య 11 నెలలనీ, ఏప్రిల్‌మాసంలో 10,445 మంది నమోదైనారనీ వారిలో యీనెలలో 2,200 మందికీ, ఏప్రిల్‌లో 1700 మందికీ ఉద్యోగాలు చూపబడ్డాయనీ యీనాడును శోభ్యతలేక్కలు చూపుతున్నాయి.

బొంబాయి ప్రభుత్వపు సహృదయం

బొంబాయి, జూన్ 14

1942 కు పూర్వం సహాయనిరాకరణోద్యమంలో పాల్గొనినందుకు గాని, పాల్గొనటానికి గాని తమ తమ ఉద్యోగాలకు తిలోదకాలాడిన ఆ తరువాత తిరిగి పదవులలో చేర్చబడిన ప్రాథమిక పాఠశాలోపాధ్యాయులందరూ బొంబాయి ప్రాథమిక విద్యాచట్టం క్రింద తమకుప్రావిడెంటు ఫండుకావాలో పెన్షనుకావాలో నిర్ణయించుకునే హక్కును స్వేచ్ఛగా పొంది ఉన్నారని బొంబాయి ప్రభుత్వం నేడు స్పష్టీకరించింది.

1948 లో జారీ చేయబడిన ప్రభుత్వపు అర్థదుద్యారా అలాటి ఉపాధ్యాయులందరూ ఉద్యోగంలో 1942 నుంచి ఉన్నట్లే భావించబడ్డారు. ఉద్యోగకాలంలో సంఘటిల్లిన విరామం జేరకపోవటం మీద సెలవుగా భావించబడ్డది. ప్రాథమికశాలలూ, ఉద్యోగంలోనే ఉంటే వారికి రావలసిన గ్రేడులలో సీనియారిటీలు కూడా వారికి ప్రసాదింపబడినై. అందుకుగాను నేడే అర్థము చేయటం జరిగింది.

"బియ్యం దొంగలు"

హైదరాబాదు జూన్ 13

నాందేడ్ జిల్లా భర్మాబాదు నివాసులైన సమందర్‌ఖాన్ సైయిద్‌సులాం అనువారు నాందేడ్‌నుండి పర్భనీకి ఉత్తరువు లేకుండా బియ్యం తీసుకపోయినారని వారిపై సేరము మోపబడి సిటీ మేజిస్ట్రేటుదే 15 రూపాయిల జరిమానా విధించబడినదనీ వారియొద్దనుండి 23 సేర్లబియ్యం ప్రభుత్వపరం చేయబడినవి.

నిమ్నజాతులకు ఉపకార వేతనములు

హైదరాబాదు, జూన్ 14.

1950-51 లో నిమ్నజాతులకు చెందిన వారికి ఉపకారవేతనములిచ్చే ప్రణాళికను కొనసాగించవలెనని ఇండియా ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలిసింది. ఈ పథకానుసారం అనులు పట్టుటకై 10 లక్షల రూపాయలు కేంద్రం మంజూరు చేసింది.

ఈ ఉపకారవేతనములు మెట్రిక్యులేషన్‌కంటె పైతరగతులలో విద్యాభ్యసనం చేసే ఒంటరివంటి ఇండియాలోని పరిగణింపబడిన విద్యాసంస్థలకు యివ్వబడును. ఇవి ఈ క్రింది కోర్సులకు ఇవ్వబడును.

వైద్యశాస్త్రము, నర్సింగు, ఇంజనీరింగు, ఆర్కిటెక్చర్, వ్యవసాయము, పశువిజ్ఞానశాస్త్రము, పశువైద్యశాస్త్రము, టెక్నాలిజీ, సైన్సు, విద్యాబోధన, సోషల్ వర్కర్స్, కామర్సు, న్యాయశాస్త్రము, అర్థము, సాంఘిక విజ్ఞానము, లలితకళలు, గ్రంథాలయశాస్త్రం.

ఉపకార వేతనములు ఇచ్చులలో అభ్యర్థియొక్క యోగ్యతే ప్రధానమైన విషయం. దాని అంతిమపట్టికలో అన్ని తెగలవారికి తగునిధమగ ప్రాతినిధ్యము కల్పించుటకై ఇతర నిర్ణయములు గైకొనవచ్చును.

ఈ ఉపకార వేతనముల సాధారణముగా ఒక్కసంవత్సరము వరకే వస్తుంది. దాని ఫలం లభించి పోస్టుగాను నిర్ణయించినట్లయితే అభ్యర్థి సరిగ్గా పనిచేయకోర్సును పూర్తి చేసుకొనుటకై మరొక విదాదికు పొడిగించవచ్చును.

ఉపకారవేతనములకు పెట్టుగాలి వరభాస్తులు నిర్ణీతఫారములపై వ్రాసివిద్యాసంస్థల అధిపతులద్వారా సెక్రటరీ, సెడ్యూల్డు కాస్టుస్ అండ్ ట్రైబుల్ పీపుల్ మినిస్ట్రీఅఫ్ ఎడ్యుకేషన్ న్యూఢిల్లీదిన నామూలు పంపవలెను.

పైవివరాలను విద్యాశాఖ ప్రటించింది.

తెలుగుకవి దాశరథి కళ్యాణ మహోత్సవం

మహబూబాబాద్, జూన్ 13

తెలుగు కవి శ్రీ దాశరథి కృష్ణమాచార్యులు గారి వివాహ. జూన్ 6 వ తేదీన గార్లలో జరిగింది. ఆ వివాహానికి పలువురు కాంగ్రెస్ నాయకులూ, పత్రికా విలేకరులూ హాజరైనారు. వధూవరులకు అనేక బహుమతులూ, సంతోషాలూ చేరినై.

మధ్యపానం బదులు తేనీటిపానం

త్రాగుబోతులకు అన్యశరణ్య

బొంబాయి జూన్ 13

త్రాగుడుకు అలవాటు బడినవారు యికనుండి విస్కీకు బదులు టీ త్రాగవలసిందిగా మద్యపానవిషేధ ప్రచార సలహాసమితి త్రాగుబోతులకు సూచిస్తున్నది. బొంబాయిలో మద్యపాన నిషేధం అమలు జరుపబడిన ప్రదేశంలో యీ సూచనలు అమలుజరుపడానికై యీ ప్రచారసంఘం కృషి జరిపిస్తున్నది.

హనుమకొండలో మీరుగా ఖాజీపేట

హనుమకొండ మీరుగా ఖాజీపేట హనుమకొండ పర్తిమధ్య రోజుకు రెండు కడగల బస్సు సర్వీసును రోడ్ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు వారు నడుపుతున్నారు. ఇది పరిశీలనా పూర్వకమైన ఏర్పాటు.

ఖాజీపేట నుండి బస్సులు 7 గంటలు 10 గంటలకు బయలుదేరి హనుమకొండ పర్తికి 8 గంటలకు 17 గంటలకు చేరుతుంది. ఇక హనుమకొండ పర్తి నుండి ఇవి 8.20 మరియు 17.10 గంటలకు బయలుదేరి ఖాజీపేటకు 9.30-1[0].10 గంటలకు చేరుతుంటవి.

వచ్చేనెల కొలంబోలో కామన్‌వెల్త్ సమావేశం

కొలంబో, జూన్ 11

ఆగ్నేయ ఆసియారాష్ట్రాలలో కామన్‌వెల్త్ ప్రతినిధులు వచ్చేనెల కొలంబోలో సమావేశమై నిధుల సమావేశం లోనూ ఆగ్నేయ ఆసియా అభివృద్ధికి నిర్దేశించిన శాశ్వతిక కార్యాలు విషయము చర్చిస్తారు. ఆగ్నేయ ఆసియా కొంతకాలిక సహాయం, 48 మిలియన్ పౌండ్లతో సహాయనిధి యీ మొదలగునవి విషయాలు మీద చర్చించెదరని తెలుస్తున్నది.

కోనేరుపల్లిలో ఆంధ్ర సారస్వత పరిషత్తు శాఖా స్థాపన

.....

హైదరాబాదు, జూన్ 14

ఈ నెల 11 వ తేదీ ఆదివారము సాయంత్రము 6 గంటలకు శ్రీ అడ్లూరి సర్వరాజుగారి అధ్యక్షతన ఆంధ్ర సారస్వత పరిషత్తు సమావేశము జరిగినది.

శ్రీయుతులు చన్నమూథవుని శేషగిరిరావుగారు, చన్నమూథవుని శేషగిరిరావుగారు, మద్దరాజుగారు, వెంకటరాజుగారు, పరిషత్తు ఆశయములు, పరిక్షల గురించి ప్రజలకు విపులముగా తెలియజెప్పిరి. తదుపరి ముందు శేఖ్రాభివృద్ధికై నూతన కార్యవర్గము ప్రజల అభిమతముతో ఈ దినమున నుదహరించిన విధముగ ఏర్పాటు జరిగినది.

అధ్యక్షులు శ్రీ అడ్లూరిసర్వరాజుగారు, ఉపాధ్యక్షులు అడ్లూరిశోభనాద్రిగారు, కార్యదర్శి చన్నమూథవుని సింగరాజుగారు, సంయుక్త చన్నమూథవుని శేషగిరిరావుగారు, కోశాధికారి అడ్లూరి నృసింహరాజుగారు.

ఈ క్రిందివారు సభ్యులుగా యెన్నుకోబడిరి.

అడ్లూరి హనుమంతరావుగారు, సి. ఎం. అగమరాజుగారు, అడ్లూరి రామరాజుగారు, సి. ఎం. వెంకటరాజుగారు, ఎర్రి హనుమంతరావుగారు.

ఢిల్లీ ఒడంబడిక వల్ల పరిస్థితులు బాగుపడ్డాయనే భావించవచ్చు

డాక్టర్ పి. సి. ఘోష్

కలకత్తా జూన్ 13

"ఇండో పాకిస్థాన్ మైనారిటీల ఒడంబడిక జరిగిన పిమ్మట పరిస్థితులు చాలా అభివృద్ధికి వచ్చాయని నా దృఢ విశ్వాసం ప్రజలందరూ ఆ ఒడంబడికను అహ్వానిస్తున్నారు" అని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ ప్రఫుల్ల చంద్రఘోష్ యిటీల తూర్పు బెంగాల్ పర్యటన కాలంది వచ్చిన సందర్భంలో తన అభిప్రాయాన్ని వివరించాడు.

ప్రభుత్వమూ ముస్లింలీగు నాయకులు పాకిస్థాన్ నేషనల్ కాంగ్రెసు సహకార సూత్రంలో పనిచేస్తే పరిస్థితులు మరింత చక్కబడగలవని ఆయన విశ్వసిస్తున్నారు.

శ్రీ ఘోష్ తూర్పు బెంగాల్ పర్యటన సందర్భంలో అనేక కష్టాలుపడి వాళ్ళు ఏర్పాటుచేసిన సభలకు అనేకమంది ముస్లింలూ హిందువులూకూడా హాజరయ్యారట అన్ని దృష్టాల ప్రజల్ని కలుసుకొనే అవకాశం ఆయనకు దక్కింది.

ఆయనిలా తెలియజరిచారు.

"అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని నిర్లక్ష్య పరచకూడదు. వీటిని పరిష్కరించటానికి ప్రభుత్వం ఉద్యమించాలి. ఈ సంఘటనలు ఆకస్మికంగా జరిగినవి. వీటిని ఆపటానికి ప్రభుత్వం ఏమీ చేయలేదు. ఈ సంఘటనలు ఆపటానికి ప్రభుత్వం ఏమీ చేయలేదు. ఈ సంఘటనలు ఆపటానికి ప్రభుత్వం ఏమీ చేయలేదు. ఈ సంఘటనలు ఆపటానికి ప్రభుత్వం ఏమీ చేయలేదు.

నాందేడ్ కళాశాల యీనెల 24 నుండి ప్రారంభం?

సికింద్రాబాదు, జూన్ 19;

ఈనెల యిరవైనాలుగవతేదీ ప్రారంభాల ప్రారంభింపబడే మరాట్వాడా అర్టసు, కామర్సు కళాశాలలో పని చేయడానికిగాను 10 మంది ఎం. ఏలు ఎం. కాంలు సిద్ధంగా ఉన్నారు. వీరంతా యీనెలలో బోధనా పద్ధతిలో అనుభవం సంపాదించినవారే. వీరు విద్యార్థుల్లో మతవర్గరహిత ప్రజాస్వామిక దృక్పథాన్ని పుష్టించడము ఆదర్శంగా పెట్టుకొని పనిచేయడానికి ముందుకు వస్తున్నారు.

యు. పి. బి. నిర్దేశంతో ప్రసంగిస్తూ కళాశాల స్థాపకులు స్వామీరామానంద తీర్థ కొన్ని సూచనలు తెలియచ్చారు.

స్వామీజీయే స్వయంగా ప్రతినెలా కొన్నిరోజులు నాందేడ్‌లో గడిపి కళాశాల పురోగమనం విషయమై శ్రద్ధ వహించనున్నారు. కళాశాల ప్రిన్సిపాలుగా సురేంద్రశాస్త్రిగారే నియమించబడ్డారు.

ఉస్మానాబాహిమిల్లుల తరఫున కట్టబడిన భవనంలో ప్రస్తుతం ఒక యేడాది వరకు యీ కళాశాల నడుస్తుంది. శాశ్వత భవననిర్మాణానికి తొలి 25 ఎకరాలభూమి సంపాదింపబడింది.

ఈ కళాశాలకోసం నాందేడ్ పౌరులు యిప్పటికే లక్ష రూపాయలు ప్రోగుచేసి యిచ్చారు. మరోయేడాదిలో మరొకలక్ష రూపాయలు యివ్వడానికి సిద్ధంగా ఉన్నారు. కళాశాల కామర్సు శాఖ నిమిత్తం మరొకలక్షన్నర ప్రోగుచేయబడింది.

ముఖ్యమంత్రి శ్రీ యం. వి. బెల్లూడి కళాశాలను ప్రారంభిస్తారు.

బెంగాలు కాంతిశీక సహాయనిధి

హైదరాబాదు, జూన్ 14:

బెంగాల్ కాంతిశీక సహాయనిధి గౌరవకార్యదర్శి కమలినీబాయిఢాగే తెలిపింగా తెలుపుకున్నారు.

బెంగాల్ కాంతిశీకనిధి కొరకై ఇంతవరకు మూడు కార్యక్రమాలు జరుపడమూ, దానివల్ల వచ్చిన మొత్తం 9349-10 3లో 7679-14-6 మిగలడమూ జరిగింది. ఈ మొత్తానికి అదనంగా హైదరాబాదు కోఆపరేటివ్ బ్యాంకువారు ఒక వెండి పొందిక కళాకుండిరంగానాకు 1750 రూపాయలను ఇచ్చారు. తీసుకొనబడిన వీరు తమ ఒకరోజు ఆదాయాన్ని ఇచ్చారు, హమ్మద్ మెహదీ, లక్ష్మణ్ సుర్జీ, ఏ. ఎఫు. ఎమ్, మూర్తగారు ఎమ్. ఎస్. సూర్య, ఆర్. జి. మూనూర్కర్, ఏ. ఎస్. ప్రకాశరావు, వినోదయరావు, మీర్ సజ్జాద్ అలీ మీరు ఇచ్చినవి మొత్తం 580 రూపాయలు.

ఖడ్గపూర్ రైల్వేవర్క్‌షాప్

ఖడ్గపూర్, జూన్ 14

16 దినాలనుండి రైల్వేవర్క్‌షాప్‌లో పనిచేస్తున్న సమ్మె నేటితో విరమింపబడినది. వర్క్‌షాప్ అధికారుల మందు ఉంచబడిన కార్మికుల ప్రతిపాదనలు పరిస్థితుల పరిస్థితుల దృష్ట్యా ఎంతవరకు పూర్తిచేయబడాలో అంతవరకు పూర్తిచేయబడటం జరిగిందని తెలుస్తున్నది. ఏమనుకున్నా యోగ్యతలు కొన్నాళ్ళక్రిందట అరెస్టు చేయబడటంతో మే 28 వ తేదీన సమ్మె ప్రారంభింపబడింది.

లాయకలీ పరీక్కేసు

నిందితులపక్షపు న్యాయవాదుల వాదన

హయిదరాబాద్, జూన్ 14

లాయకలీ పరీక్కేసును విచారిస్తున్న స్పెషల్ జడ్జి ఎస్. కుర్మయ్య సమక్షంలో డిఫెన్సుకౌన్సిల్ మీర్ ఖాసిం తన వాదనను పూర్తిచేసారని ఈ కేసులో మొత్తం 31 మంది విచారింపబడుతున్న విషయం పాఠకులకు విదితమే.

హయిదరాబాద్ ప్రజా రక్షణం, ప్రజాప్రయోజనాల రక్షణ నిబంధనలు ఈ సందర్భంలో అనవసరం అని వీలులేదని ప్రాతమూలకంగా కాకుండా పోటీమాటలలో ఇన్‌స్పెక్టర్ జనరల్ లాయకలీని ముందు అనుమతి తీసుకొనకుండా, ఇంటి నుండి బయటికి రప్పించడం, అరెస్టు చేయడం కూడదని మిస్టర్ మీర్ ఖాసిం వాదించాడు.

ఈ దస్తావేజు నిబంధనలు నిజాం ఏర్పరచిన శాశ్వతిక ప్రభుత్వం అనగా ఆహోదాన్ని పొంది అస్థిత్వ అమలులోనికి తెచ్చినవి. ఈ నిబంధనలు అమలు కావటానికి కొనసాగి నిజాం ప్రభుత్వ తన పర్యాధికారాలనూ ఇచ్చి నియమించిన సైనిక గవర్నర్‌కూడా పంత్‌గారిని పెట్టలేదు. దీని పై న్యాయశాఖ కార్యదర్శి ఎస్. ఎమ్. యూనస్ సంతకం ఉంది అనుకోవల్ల ఈ నిబంధనలు అవసరమైన న్యాయశాస్త్ర పాంప్రదాయాలను పరిపాలించుకోవలేదు.

భారతదేశపు రాజ్యాంగానికి ఈ నిబంధన వ్యతిరేకంగా ఉన్నదని కొనసాగుతుంది అని పబ్లిక్ అభ్యర్థిగా సూచించాడు. రాజ్యాంగ నిబంధనలనుబట్టి విచారణలో ఇన్‌స్పెక్టర్ జనరల్ లాయకలీని ముందు అనుమతి తీసుకొనకుండా, ఇంటి నుండి బయటికి రప్పించడం, అరెస్టు చేయడం కూడదని మిస్టర్ మీర్ ఖాసిం వాదించాడు.

ఈ దస్తావేజు నిబంధనలు నిజాం ఏర్పరచిన శాశ్వతిక ప్రభుత్వం అనగా ఆహోదాన్ని పొంది అస్థిత్వ అమలులోనికి తెచ్చినవి. ఈ నిబంధనలు అమలు కావటానికి కొనసాగి నిజాం ప్రభుత్వ తన పర్యాధికారాలనూ ఇచ్చి నియమించిన సైనిక గవర్నర్‌కూడా పంత్‌గారిని పెట్టలేదు. దీని పై న్యాయశాఖ కార్యదర్శి ఎస్. ఎమ్. యూనస్ సంతకం ఉంది అనుకోవల్ల ఈ నిబంధనలు అవసరమైన న్యాయశాస్త్ర పాంప్రదాయాలను పరిపాలించుకోవలేదు.

ఉంచడానికి వీలు లేదనీ ఇకను వాదించాడు. హయిదరాబాద్ నిబంధనలు పోలీసు మిలటరీఉద్యోగులకు విస్తృతాధికారాలను ప్రజా శ్రేయస్సుకోరి ఇస్తున్నాయని మీర్ ఖాసిం విమర్శించాడు.

కోర్టువారు నిందితులు పక్షపు మరి ఇద్దరు న్యాయవాదుల వాదనలనిన్నాయి. రేపు ప్రాసిక్యూషన్ వారి వాదనను కోర్టు పరిశీలిస్తుంది.

ఆర్యకుమార సేవక సమావేశం

హైదరాబాదు, జూన్ 13

ఆర్యకుమార సేవక సమితి శ్రీ రాజా ప్రకాశరావు కోఠీలో జూలై 2వ తేదీన ఉదయం 11 గంటలకు మధ్యాహ్నం 5 గంటలవరకు జరుపుతుంది.

పల్లవి శాఖామాత్యులు పండిత్ నిజాయతరావు విద్యాలంకార్ ఆ సమావేశాన్ని ప్రారంభిస్తారు. పండిత్ గంగారాం సభాధ్యక్షత వహిస్తారు.

ప్రొఫెసర్ నిర్మల కుమార్ సేన్

కలకత్తా జూన్ 13

గ్రేటు బ్రిటన్ ఇండియాలకు చెందిన రాయల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమిస్ట్రీలో 'ఫెలో' గా చేర్చబడిన భారతీయ రసాయనిక వేత్త శ్రీనిర్మల్ కుమార్ సేన్‌గారిని చేర్చడం సంభవించింది.

శ్రీసేన్ కలకత్తా ప్రెసిడెన్సీ కళాశాలలో కెమిస్ట్రీ శాఖకు అధిపత్యం వహిస్తున్నారు.

నోటీసు

బట్టల పంపకము

మే నెలకోటా ది. 5-6-1950 ది. 15-6-1950 వరకు యివ్వబడునని యిదివరలో ప్రకటించినదానికై సదరు జిల్లాలలోని పర్మిటుదార్లకు తెలియజేయునది యేమనగా ది. 20-6 1950 తేదివరకు కోటా యిచ్చుటకు గడువు పొడిగించి నామ కావున ఆ యాజిలాలు వారు కైనా తెలిసిన తేదివరకు వచ్చి కోటా సరుకులు తీసుకోవలయును.

ఇట్లు

మొయిగు వెంకటయ్య

కాంట్రాక్టు కార్యదర్శి.

డిస్ట్రిబ్యూషన్ కమిటీ.

సికింద్రాబాదు

బట్టల వర్తక సంఘము

నేటిరాత్రి 7 వ వారము నేటిరాత్రి

శోభనాచల మరియు బి. ఎ. సుబ్బారావుగారి సృష్టి

పల్లెటూరి పిల్ల

తారాగణము:- అంజలీదేవి, నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు

ప్రతిదినము రెండాటలు:- 6—30, 9—45

ప్రతి శుక్ర, శని, ఆదివారములందును, ఇతర శెలవు దినములందును

మ్యాటిని ప్రదర్శనము పగలు 3-00 గంటలకు

మినర్వా టాకీస్

సికింద్రాబాదు ద.

రాత్రి రెండవ ప్రదర్శనము తరువాత, మినర్వా నుండి హైద్రాబాదు వరకు ప్రత్యేక బస్సు ఎర్పాటు కలదు.

పూర్ణ పిక్చర్సు వారి విడుదల

నేటిరాత్రి నేటిరాత్రి

దీన్ పిక్చర్స్ వారి సాంఘిక చిత్రము

జగజ్జెత్తి

తారలు:— సురయ్యా, సాదిఖ్ అలి, సులోచనాచటర్జీ మొ॥

ప్యారమౌంటు సినిమా సికింద్రాబాదు ద.

PARAMOUNT CINEMA
PHONE № 7230
SECUNDERABAD



చాలాకాలము పనిచేయు,

మైసూరు

ల్యాంపులు

ఏజంట్లు

సెంట్రల్ ట్రేడింగు కంపెనీ

కింగ్సువే

సికింద్రాబాదు

స్టాకిస్టులు:

దక్కన్ ఎలెక్ట్రికు స్టోరు

సుల్తాన్ బజారు

హైదరాబాదు

Std

గ్రామ వార్తలు

రాత్రిపాఠశాల ప్రారంభము

హనుమకొండ, 14.6.50.

ఈనెల 9వ తేదీ సాయంత్రము గంట్రేలకు శ్రీ మధురకవి లక్ష్మీనరస్యయ్యగారి కృషిఫలన చకిలముపంచాతరయ్యగారి ధర్మశాలలో ఆంధ్రసారస్వత పరిషత్తు పరీక్షవిద్యార్థులు మరియు హైద్రాబాదు రాజ్య హిందీప్రచారసభ పరీక్ష విద్యార్థులు సమావేశమైరి, శ్రీ వి. కె. గుప్త, శ్రీ విజయమారి వెంకయ్య, శ్రీ రామప్రసాద నరస్యయ్యగార్లద్వార ఆంధ్ర భాష మరియు హిందీభాషకుగల ప్రాముఖ్యతలను వివరించిరి. తర్వాత విద్యార్థులకు పాఠములు ఆరంభించుటకై. సమావేశమునకు ముందు ఆర్యవీర్ దళ్ డ్రిల్లు, వ్యాయాము ప్రదర్శన జరిగెను. పాఠశాల ముఖ్యసహాయకులను శ్రీ చకిలము పంచాతరయ్యగారు సమావేశములో పాల్గొనిరి.

ఈ పాఠశాలలో హైద్రాబాదు రాజ్య హిందీప్రచారసభ పరీక్షా కేంద్రముకు శ్రీ కె. లక్ష్మణస్వామిగారు వ్యవస్థాపకులుగాను ఆంధ్రసారస్వతపరిషత్తు పరీక్ష కేంద్రమునకు శ్రీ మధురకవి లక్ష్మీనరస్యయ్యగారు వ్యవస్థాపకులుగాను నియమితులై విద్యాప్రచారము విరివిగా జరుపుచున్నారు. ఇంతవరకు హిందీ పరీక్షకు 48 విద్యార్థులు ఆంధ్రసారస్వత పరిషత్తు పరీక్షకు 78 విద్యార్థులు పరీక్షలకు సిద్ధమగుచున్నారు.

కొడవండ్లగ్రామ గ్రంథాలయ కార్యదర్శిగారి నిర్బంధము

కొడవండ్ల, 14-6-50.

పైగ్రామ నివాసియగు యం. రామచంద్రయ్య అనే వారిని నైజాంపోలీసు మొండ్రాయిసివిల్ బ్యాంపువారు 3-6-50 తేదీన గ్రంథాలయము ప్రక్కన ఖాళీ పోలాన రెండుతుపాకి గొట్టాలు దొరికినందున నీవే భాధ్యుడవని అరెస్టుచేసి నిర్బంధములో ఉంచినారు.

కమ్యూనిస్టు వ్యతిరేక ప్రదర్శనము

మానుకోట 14-6-50

ప్రభుత్వంవారు జిల్లాలలో శాంతి భద్రతల నెలకొల్పుటకుగాను ప్రచార పాఠశాలను చాలా చక్కగా వినియోగపరుస్తున్నారు.

ఈమధ్యనే యెనుమాముల గ్రామములో ప్రదర్శనాలను కల్లూరు ప్రాంతాలలో ప్రదర్శించుటకు తీసుకున్నారు.

మండలివారు మూలగుడ మరియు ప్రకటనాలూ శోభనాచలమువారు ప్రదర్శించి నిన్నటి రాత్రి అక్కడ కల్లూరు ప్రదర్శించారు వారి ప్రదర్శనకు చాలాదిజనంకదలి వస్తున్నారు. విజయవంతముగా ప్రదర్శనలు జరుగుచు వున్నవి.

వనపర్తిలో హరిజన పెండ్లిళ్లు

వనపర్తి 14-6-50

పాఠశాల కాలమునుండి స్థానికహరిజనులు వివాహానంతరము పురవీధుల గుండ బయలుదేరి మొదటిసారిగా జరుపకుండిరి. ఈ వత్సరము శ్రీయుత వి. రామచంద్రారెడ్డి, బి. ఏ. ఎల్. బి. గారు పోతన్నపాడులన ఇతర వర్ణస్థులతో పాటు హరిజనులు సలాంచదముగ బంగీ శిరధము కూడిరి అలంకరించి పసుపురంగుల కూర్చొబెట్టి మేళతాళాయిత్యములతో పుర వీధుల గుండా వెడలి బ్రాహ్మణవీధిలో నివాసముగా నున్న ప్రోత్సాహపుల ఇంటిలోకి ప్రవేశించి ప్రతిపక్షమారులు తాంబూలాలు మరియు పంచిన పెంటనే 1 రూపాయి ప్రచారము దక్షిణ ఇచ్చుచు ఇద్దాం కట్నముగా నేర్పాటు చేయగ నేటికి 50 పెండ్లిండ్లకుగాను ఐదు రూపాయల కట్నముగా నొసగినట్లు విశ్వసనీయముగా తెలియుచున్నది. కొందరు పురజనులు (అస్పృశ్యతాదోషమును పాటింపక) ఉత్సవాదులలో పాల్గొని దిగ్విజయపరచిరి.

పబ్లిక్ రేడియో ప్రజల స్వాధీనము

(స్వ.వి)

వనపర్తి 14-3-50

పోలీసు చర్యానంతరము రెండు వత్సరములనుండి ప్రజలకందుబాటులో లేని పబ్లిక్ రేడియో పట్టణప్రజలకోరికపై టి. శారదా యాదరెడ్డి, బి.ఏ తహసిల్దారు మీర్ ముజ్లిన్ గారి కృషిఫలితముగా లోకల్ ఫండ్ రేడియోపట్టణ ధర్మస్థాపకమునుపై భారమువస్థాపించి యథాపూర్వముగా పనికాలము 6 ఘంటలనుండి రాత్రి 11-30 నిముషములవరకు క్రమముగా వినిపించుమందుటకై ఇచట ప్రజల హర్షమును పలికించిరి.

శుభ్రవీడు గ్రామ వైద్యశాల

(స్వ.వి)

మానుకోట 14-6-50

గోపయ్యగారి జ్ఞాపకార్థముగా శుభ్రవీడు గ్రామంలో పల్లెటూరి ప్రజల సౌకర్యార్థమైనిర్మించబడిన వైద్యశాలమరియు కల్లు జిల్లా సివిల్ పరిపాలనాధికారి టి. శ్రీనివాసరావుగారు కంకుస్థాపనచేసిరి. ఈ వైద్యశాలకు గండ్రసాగారు రావుగారు 20 వేల రూపాయల విరాళమిచ్చియున్నారు.

ఆంధ్రసారస్వత పరిషత్తు పరీక్షా కేంద్రస్థాపన

మరిపల్లు, 14-6-50

తేది 8-3-50 శుక్రవారం సాయంత్రము అయిదు గంటలకు శ్రీ యాదేశీ విచారి గ్రామ కాంగ్రెసు కార్యదర్శి అధ్యక్షతన ఆంధ్ర సారస్వత పరిషత్తు కేంద్రస్థాపన సభ శ్రీ అంజనేయదేవాలయములో జరుగుచున్నది. ప్రార్థనా సంతరము యిరువురు పట్టణ సారస్వత పరిషత్తు నిర్వహణాధి పరిషత్తు యొక్క అంధ్రభాషా అభివృద్ధిగురించి ప్రసంగించిరి. ప్రధాన కేంద్రమునుండి రాబోయే అధ్యక్షులవారు చదివి వినిపించుచున్నారు. తర్వాత యీ కేంద్ర కార్యవర్గము ఏకగ్రీవముగా ఎన్నుకో బడినది.

అధ్యక్షులు:- శ్రీ యస్. శంకరలింగం బి. ఎ. బి. ఎల్. కార్యదర్శి శ్రీ కె. వెంకటయ్య, కోశాధికారి శ్రీ కె. రాజయ్య.

జాగీర్లు ఇచ్చే ప్రతిఫలాన్ని రూపొందించి హైద్రాబాదు సంస్థానంలోని సమ్యోచనలు

హైద్రాబాదు, జూన్ 14:

హైద్రాబాదు సంస్థానంలోని జాగీర్దారుల రద్దు సంభాందంలో ఇచ్చే ప్రతిఫలాన్ని గూర్చి సమాలోచించడానికై హైదరాబాద్ సభ్యులు ఎమ్. శేషాద్రి, ఆర్థిక సభ్యులు సి. వి. ఎన్. రావు, జాగీర్దార్లు నేడు సెక్రటరీగారు వి. వి. మెనన్‌లతో జూన్ 15 వ తేదీ సంప్రదింపులు జరపగలరని తెలుస్తున్నది.

జాగీర్లు సంస్థానాలు పాయగల జాగీర్లలో సమైక్యం చేయబడిన తర్వాత జాగీర్లకు ఇచ్చే ప్రతిఫలాన్ని గూర్చి ప్రస్తావన కొన్ని నిర్ణయాలు వచ్చినవి. 1వ తేదీనుండి 21 తేదీవరకు ఈ నిమిత్తమై అడగా చేయబడినది.

కామారెడ్డి ప్రభుత్వ పాఠశాల

హైద్రాబాదు, జూన్ 4:

కామారెడ్డిలోని ప్రభుత్వ పాఠశాలలో స్థానిక కాంగ్రెసు కమిటీ కృషి ఫలితంగా 8 వ తరగతి తెరబడినది. ప్రస్తుతం ఈ పాఠశాలలోగల ఉపాధ్యాయులు సంఖ్యలో మరి ఇద్దరు ఉపాధ్యాయులను నేర్పబడినారు. ఈ పాఠశాలలో తొమ్మిదవ తరగతి వచ్చే ఏడు తెరవబడుతుంది.

సరిహద్దు జిల్లాలలో కమ్యూనిస్టుచర్యలు

పరిశీలనకు త్రైపక్షసమావేశం

హైదరాబాద్ జూన్ 13

కేంద్ర ప్రభుత్వం హైద్రాబాద్ మద్రాసు ప్రభుత్వాలు అధికారులు జూన్ 13 వ తేదీనాడు విజయవాడలో సమావేశమై ఇంతవరకు సరిహద్దుజిల్లాలలో జరుగుచున్న కమ్యూనిస్టుచర్యల అణచివేతకు ప్రభుత్వాలు తీసుకొంటున్న చర్యలు ఎంతవరకు ఫలప్రదమైనాయో పరిశీలించుకొంటారని తెలుస్తున్నది. ఈ త్రైపక్షసమావేశానికి కేంద్ర ప్రభుత్వప్రతినిధులు, కాళా కార్యదర్శి హెచ్. ఎం. ఆర్. అయ్యంగార్ రాగలడని విశ్వసించబడుతున్నది. ఇక హైద్రాబాదుపక్షాన తెలంగాణా ప్రాంతపు స్పెషల్ ఆఫీసర్ క్యాప్టెన్ నంజప్ప మరికొందరు అధికారులు పాల్గొంటారు.

తాండూరు తాలూకాలో దౌర్జన్యాలు

తాండూరు, 14-3-50

తాండూరు తాలూకా గుల్బర్గా జిల్లాలో చేరినది. సుమారు 18 రోజుల నుండి కమ్యూనిస్టు విధ్వంసక చర్యలు దుష్టప్రజల గ్రామాలలో ఘోరాతి ఘోరంగా జరుగుచున్నవి. విత్తనాలు తీసే ఈ గ్రామంలో ప్రజల స్వాతంత్ర్యాలు తాండూరు పురపాలకమైనవి. ప్రభుత్వమువారు ఈ విషయమున తక్షణమే తగు చర్య తీసుకొన వలయును. మరియు గ్రామాలలో పశువుల వ్యాధి విపరీతంగా ఉన్నది. నిన్నటిరోజు ఒక స్త్రీని విచిత్రంగా హత్యచేసి పోస్టుమార్టం మంచిరములో పాతిపెట్టారు.

పోలీసు వారి డెస్సులను అడ్డగించినట్లు తెలుస్తున్నది. తొలుతమొదటి అరణ్యప్రదేశంలో విశేషంగా భయపడుతున్నారు. పెద్దపేరుల మంత్రిగారి డెస్సును అడ్డగించినారు. కొన్ని పోలీసు జీపులు కాల్చివేసినట్లు వార్త.

కమ్యూనిస్టు దుండగుల చర్యలు

మానుకోట, 14-3-50

తేదీ 9వ తారీఖున మానుకోట తాలూకా జమునూరు పల్లి గూడెం లచ్చమరెడ్డి గారి పాలిస్తు వ్యవసాయ పనిముట్లు అనగా 10 పోర్టు బండ్లవాళ్ళు కలిసి పాలేర్లను చావబాదుచు ఎంతో మొరపెట్టుకొనగా బండ్లుకొరకు కాల్చివేసి ఎద్దులను మరియు మనుష్యులను వదలినారు. ఒక సమయమున కమ్యూను దళిక పేర్ వెకర్ రోడ్లన్నియు మూత పడగలవు. వారల దుష్ట చర్యలు మునాటి గారల కాత్తర ప్రభుత్వమువారు శ్రద్ధ వహించి అడవిప్రాంతమైన కంకాలపల్లిలో ఒక సంబంధి మందిగల సివిల్ సెంటర్ ఏర్పరచినారో అప్పుడు గ్రామాల ప్రజల స్వతంత్రమును కలుగు ప్రాణ మాన రక్షణ అవసరము.

రెవెన్యూ మంత్రికి

డి.బి.ఆర్ మిల్లు కార్మిక సంఘ అభినందన

హైదరాబాదు జూన్ 13

స్థానిక డి.బి.ఆర్. మిల్లు కార్మికులు రెవెన్యూమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారి గౌరవార్థం సత్కారసభ జరిపి వారిని అభినందించారు.

శ్రీ రావుగారు పై కార్మిక సంఘ స్థాపన కాలంనుండి దానికి అధ్యక్షులుగా ఉన్నారు. వారిజీతాలు 21 రూపాయిల 10 అణాలనుండి 60 రూపాయిల వరకు పెంచటానికి శ్రీ రావుగారే కారణులు. చట్టబద్ధమైన మార్గాలలో వారితోపాటు శ్రీ రావుగారు అనేక క్లిష్టసమస్యలలో వ్యవహరించి, అతి శక్తివంతంగా వారి పక్షాన పాల్గొని న్యాయస్థానం ముందు వాదించారు.

శ్రీ రావుగారు పై కార్మికులు మరొక దినం కార్మికులు వి ప్రసంగం చేస్తారు.

పై కార్మికసంఘ కార్యవర్గమూ, మరికొందరు ప్రముఖ కార్మికులూ యూనియన్ కార్యదర్శి శ్రీ బ్రహ్మానందాచారి నాయకత్వాన శ్రీ రామకృష్ణరావుగారిని పుష్పమాలాలంకృతులు చేశారు.

అనంతరం శ్రీ బ్రహ్మానందాచార్యులవారు కార్మికులుద్దేశించి ప్రసంగిస్తూ వారందరూ ఐ. ఎన్. టి. యు. సిద్ధాంతాలను పాటించాలని శిక్షణనిచ్చారు.

శ్రీ కృష్ణారావుగారు కార్మికులు స్వేచ్ఛగా ఉండుటకు తమ సమస్యలు పరిష్కారమగునని, కార్మికుల స్థానంలో తగు యత్నములు జరిగేవరకు పార్లమెంటు సభ్యులు శ్రీ పులిగారు నాయకులు వ్యవహరిస్తారని, అమెన్నికలైన త్వరలోనే జరుగుతాయని తెలియ పరిచారు.

నేటిరాత్రి నేటిరాత్రి

శోభనాచల మరియు ఎం. ఆర్. వారి

అమూల్య కానుక

ఈనాటి మహత్తర చిత్రమునిపత్రికలచే, ప్రజలచే ప్రశంసింపబడిన మహా పతివ్రతాశిరోమణి కథ

లక్ష్మమ్మ

తారలు:- కృష్ణవేణి, లింగమూర్తి, దక్షిణి, నారాయణరావు

దర్శకుడు:- గోపీచంద్

ప్రతి దినము రెండాటలు:- 6—30, 10—0 రాత్రి

ప్రతి శుక్ర, శని, ఆదివారములందు మ్యాటిని ప్రదర్శనము పగలు 3-00 గంటలకు

సాగర్ టాకీస్

(Edin) హైద్రాబాదు ద.

నేటిరాత్రి నేటిరాత్రి

రమణిక్ సృష్టి

తారామతి (హిందీ)

కఠిన హృదయములనైనా కరగించు పౌరాణికచిత్రము

తారాగణము:- శోభనాసమర్థ్, నాయంపల్లి, అనంత్ మరాఠి, బేబీశకుంతల మొ॥

ప్యాలెస్ టాకీస్

(EDIN) ఆబిడ్సురోడు — హైద్రాబాదుద.

రాగిణీ వారి

తిరుగుబాటు

[తెలుగు]

తారాగణము:-

- కృష్ణవేణి
- శాంతాకుమారి
- నారాయణరావు
- లలిత, పద్మిని మొ॥

అద్భుతమగు మూడవ వారము నేటిరాత్రి

★

కథాసంగ్రహము

సృష్ట్యాదినుండీఊడ బుద్ధిలేని మానవుడెప్పటికి, తనకులాభధాయంకాని వస్తువుకై పరుగెత్తుతూ వచ్చాడు. విశ్వాసం తరుచుగా విస్మృతమాతూ, "ప్రేమ" యనేపవిత్ర శబ్దము అపవిత్రమాతూ, వచ్చింది.

కానిఈజీవిత విశేషాలలోవిస్మృత కపాలాలలో దగ్ధహృదయాలలో భగవజ్జ్యోతిలాగు, అచంచలంగా మిగిలిపోయినది స్త్రీహృదయమే. ఆ కోమలహృదయానికే ప్రేమించటం తెలుసు; క్షమించటం తెలుసు.

"బుద్ధిబలం లేనివానికి ఏకాయకీగాఅదృష్టం ఫలిస్తే అదివానికి దుర్భరమైపోతుంది. తన వారనేకాదు చివరకు తన్నుతానే మరచిపోతాడు. ఇదే మీరు తిరుగుబాటు లోచూస్తారు.

ప్రతిదినము మూడాటలు:- ★ 3—0, 6—30, 10—0

కాంప్లిమెంటరీ మరియు తగ్గింపురేట్లు నాలుగు వారాలవరకు పూర్తిగా అపివేయబడినవి.

రాజేశ్వర్ టాకీస్ సికింద్రాబాదుద.

కర్నాటక ఫిల్ము లిమిటెడు సికింద్రాబాదువారి ద్వారా విడుదల

చౌదరి టాకీస్- వరంగల్,

స్వరాజ్ టాకీస్- మహబూబ్ నగర్ లోగూడ ప్రదర్శింపబడుచున్నది.

గోలకొండపత్రిక

విళంబినామ సం॥ జ్యేష్ఠబ॥ ౧౫ గురువారము

శ్రీమద్రామాయణము

ప్రపంచ మహాకవులలో మొట్ట మొదలు పేర్కొన దగిన వాడు వాల్మీకి మహర్షి- వాల్మీకి రామాయణము ప్రపంచ సారస్వత మునకే ఉత్తమోత్తమైన మహాకావ్యము.

మొట్ట మొదటిసారి సాహిత్య ప్రపంచము నందు మానవ జీవితమునకు ప్రాధాన్యత నిచ్చి, కవిత్వమునగా జీవితవిమర్శనను సిద్ధాంతమును ప్రతిపాదించిన కవిశేఖరుడు వాల్మీకి.

వాల్మీకి రామాయణము భారతీయులందరికిని ఆరాధ్యమైన పవిత్ర గ్రంథము. భారతదేశము నందలి వివిధ భాషలలో తులసీదాసు ప్రభృతులగు కవులనేకులు రామాయణమును పలు విధములుగా కీర్తించి ధన్యులైనారు.

ఆంధ్ర భాషయందు గూడ భాస్కర రంగనాథాదులు రామాయణములను రచించిరి. అయితే వారిరచన వాల్మీకమునకు పరిమైన అనువాదము కాదు. తెలుగులో వాల్మీకమును పరిగా అనువదించవలెనను తలంపుతో గోపీనాథ వాసు దాసులు రామాయణ రచన గావించిరి.

ఇతర ప్రాంతాల యందు వలె తెలుగుసీమలో భారత భాగవతాదులకున్న ప్రాదాదరణ రామాయణమునకు లేకపోవుటకు ముఖ్య కారణము తులసీదాసు, పోతన, కవిత్రయమువంటి కవుల చేతులలో రామాయణ రచన పడక పోవుటయేయని చెప్పవచ్చును. ఆగోరతను శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి రామాయణము తీర్చుచున్నదనుట నిస్సంశయము.

కవిసామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు వాల్మీకి రామాయణమును తెలుగు జేయుటకు అన్నివిధాల తగినవారని వారి రమణీయరచన ఋజువు చేయుచున్నది. తెలుగులో ఇన్ని రామాయణము లున్నప్పటికిని మరొక రామాయణ మేలయను ప్రశ్నకు సముచితముగా సమాధానమిచ్చుచు, తమ రామాయణ విశిష్టతను నిరూపించి అద్వయితసిద్ధాంత ప్రతిపాదనా దృక్పథముతో తాము యీ రామాయణ రచనకు సక్రమించినామని చెప్పి, వారు కావ్యపఠనము ప్రారంభించిరి.

శ్రీ సత్యనారాయణ గారి రామాయణము అపారమైన సాహిత్య సంపదతో, శోభిల్లు చున్నది. రచనలోని విశిష్టతను, చమత్కారములను, వివిధవిషయ విజ్ఞానమును గూర్చి స్వయముగా వ్యాఖ్యానించుచు, మధుర మధురముగా రామాయణమును వారు చదివి వినిపించుచు తాము పులకితులై, శ్రోతలను ఆనంద పరవశులను జేయుచున్నారు.

వారము దినాలనుండి శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయమున సత్యనారాయణగారి రామాయణపఠనం జరుగుచున్నది. హైదరాబాదుపౌరులు, యీ అమూల్యావకాశమును గోల్పోవక మహాకవి కావ్య రసామృతమును గ్రోలి, కృతార్థులు కాగలరని ఆశించుచున్నాము.

... ..

హెచ్.యస్.యల్.సి పరీక్షా ఫలితాలు

మొన్నటి శనివారము నాడు హెచ్. యస్. యల్. సి పరీక్షా ఫలితాలు ప్రకటింపబడినవి. ఈపరీక్షలలో మొత్తము రాష్ట్రమునందు నూటికి 45 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులైనారు. అందువలన యీ పరీక్షాఫలితాలు ఉండవలసినంత ప్రోత్సాహ కరముగా లేవని చెప్పవలసి యున్నది. రాష్ట్ర మునందలి ఉన్నత పాఠశాలలు ఇకముందు ఇప్పటి కన్న యెక్కువ సంతృప్తికరముగ ఫలితాలు తీసికొని వచ్చుటకై కృషి జేయుట అవసరము. విద్యార్థులు గూడతమపాఠములయందు మరింత శ్రద్ధను దీసికొనవలసి యుండును.

మన హైద్రాబాదు రాష్ట్రమున ఆంధ్రులచే నిర్వహింప బడుచున్న ఉన్నతపాఠశాలలు మూడు కలవు. ఒకటి ఆంధ్ర బాలికా పాఠశాల, రెండవది ఆంధ్ర విద్యాలయము హైదరాబాదు. మూడవది ఆంధ్ర విద్యాభివర్ధని పాఠశాల వరంగల్లు. ప్రయివేటుగా నిర్వహింపబడుచున్న యీసంస్థల పరీక్షా ఫలితాలు అనేక ప్రభుత్వ పాఠశాలల పరీక్షా ఫలితాలకన్న మేలుగానున్నవి.

ఆంధ్ర బాలికా పాఠశాలలో నలుగురు బాలికలు రెండవతరగతి యందు, 19మంది బాలికలుమూడవ తరగతియందు ఉత్తీర్ణులైనారు. మొత్తము రాష్ట్రములో ఉత్తీర్ణులైన విద్యార్థులలో నూటికి45 అయియుండగా, యీ బాలికా పాఠశాలలో నూటికి 78 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులగుట అత్యంత ప్రశంసనీయమని చెప్పవలెను. ఈ బాలికా పాఠశాల కార్యనిర్వాహక వర్గమునకు మరియు హెడ్ మాస్టరుగారికి మా అభినందనలు అర్పించుచున్నాము.

ఆంధ్ర విద్యాలయములో 18 మందిపరీక్షలలోకూర్చొనితొమ్మండుగురు ఉత్తీర్ణులైనారు. ఇందువలన నూటికి యేబదిమంది ఉత్తీర్ణులైనారని స్పష్ట మగుచున్నది. మరొక విశేషమేమనగా, ఆంధ్రవిద్యాలయమునుండి ఉత్తీర్ణు లైనవారిలో ఒకరు ప్రథమశ్రేణిలో, కడపు ఎనిమిదుగురు ద్వితీయ శ్రేణిలోను, ఉత్తీర్ణులైనారు. (తృతీయ శ్రేణిలో యెవరును లేరు) ఈఆంధ్రవిద్యాలయమునుండి హెచ్. యస్- యల్. సి పరీక్షలకుపంపబడిన మొదటి జట్టు యీయవలెనని కోరుచున్నాము.

ఆంధ్ర బాలికా పాఠశాలకు వలె ఆంధ్ర విద్యాలయమునకు గూడ మన రాష్ట్రమునందలి సుప్రసిద్ధ విద్యాపోషకులగు రాజా బహద్దరు వెంకట్రామా రెడ్డిగారే అధ్యక్షులు. ఈ ఆంధ్ర విద్యాలయము ఇంత బాగుగా నిర్వహింప బడుచున్నందులకు ముఖ్య కార్యకర్తలగు శ్రీ జే. వి. నరసింగరావు బి. యే. యల్. యల్. బిగారిని శ్రీయుత. కె. రావు బి. యస్. సి. యల్. యల్. బి గారిని, మరియు పాఠశాల హెడ్మాస్టరు గారిని ఉపాధ్యాయ వర్గమును మేము హృదయపూర్వకముగా అభినందించు చున్నాము ఈవిద్యాలయమును గూర్చి ఇంకొక సంగతికూడ గమనింపవలసినది కలదు ఈ విద్యాలయము నుండి ప్రస్తుత ము పరీక్షలో కూర్చుండిన విద్యార్థులు మొట్ట మొదటిసారిగా ఎనిమిదవ తరగతిలో ప్రవేశించినప్పుడు ఇక్కడి రాజకీయ కారణాలవలన, రెండు మూడు నెలలు విద్యాభ్యాసము జరుగక ముందే విద్యార్థులు చదువును బహిష్కరింపవలసి వచ్చినది. తరువాత ఒక సంవత్సరము వరకు చదువు జరుగనేలేదు. అందుచేత యీ సారి పరీక్షలలో కూర్చుండిన యీ విద్యార్థులు మూడు సంవత్సరాల పాఠ్యప్రణాళిక ఒక సంవత్సరము పైన కొన్ని నెలలోనే పూర్తిచేయవలసి వచ్చినది.

వరంగల్లులోని ఆంధ్ర విద్యాభివర్ధనీ పాఠశాలలో పరీక్షకు కూర్చుండిన మొత్తము 86మంది విద్యార్థులలో మొత్తము 16 మంది (ఇందులోఏడుగురు ద్వితీయ శ్రేణిలోను తొమ్మండుగురు తృతీయ శ్రేణిలోను ఉత్తీర్ణులైరి. మొదటి తరగతిలోయెవరూ ఉత్తీర్ణులు కాలేదు. ఈ పాఠశాలనుండి విద్యార్థులు నూటికి 42 మంది వంతున ఉత్తీర్ణులైరి. ఈ పాఠశాల ఫలితాలు ఇకముందు సంవత్సరము నుండి ఇంతకన్న యెక్కువ బాగుగా నుండునట్లు హెడ్ మాస్టర్ గారు, ఉపాధ్యాయవర్గము కృషిచేయ వలెనని మేము కోరుచున్నాము.

ఈ సందర్భములో మరొక విద్యాసంస్థనుగూర్చి ప్రత్యేకముగా ప్రశంసించవలసిన అవసరముకలదు. మూగ, బధిర, అంధులకొరకై ప్రత్యేక ముగా నిర్వహింప బడుచున్న ఉన్నత పాఠశాలనుండి ముగ్గురు విద్యార్థులు యీపరీక్షలో నూర్చొని ముగ్గురుకూడ ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైనారు. అనగా నూటికినూరు మంది ఉత్తీర్ణులైనారు.

ఇందుకొరకే మేము యీమూగ బధిర, అంధ, పాఠశాలను మిక్కిలి ప్రశంసనీయ ముగా నిర్వహించుచున్న ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయబృందమును హృదయపూర్వకముగా అభినందించుచు ప్రభుత్వ విద్యాశాఖ, యీసంస్థకు అత్యధికమగు సహకార ముకు యీయవలెనని కోరుచున్నాము.

— —

ఆర్యప్రతినిధిసభ నియామకాలు

హైదరాబాదు, జూన్ 13

అఖిల ఆర్యసమాజ ప్రాథమిక, మాధ్యమిక ఉన్నత పాఠశాలలపైనా కళాశాలల పైనా బాలికా పాఠశాలపైనా పర్యవేక్షణ జరుపుటకుగాను ఆర్య ప్రతినిధి సభవారు శ్రీ వెంకటస్వామి అధ్యక్షతన ఒక విద్యావిషయక సంఘాన్ని నియమించారు.

పై సంఘానికి శ్రీ గంగారాంగారు కార్యదర్శి ప్రచారశాఖ ప్రధాని శ్రీ దిగంబరరావు బీగంపేట కన్యాపాఠశాలా నిర్వహణకుగాను ఒక ఉపసంఘాన్నికూడా ఆర్యప్రతినిధిసభ నియమించింది.

లాల్‌దర్వాజాలో కార్మిక వర్గాల పరిస్థితులు

హైదరాబాదు, జూన్ 12

ఆదివారం జూన్ 11, 1950 తారీఖున సాయంకాలం 6 గంటలకు హైదరాబాదు 200మంది రాజకీయకార్యకర్తలు జహాపూర్ మైదానంలో సమావేశమైనారు. లాల్‌దర్వాజా ప్రాంతంనుండి ప్రారంభించి అచ్చటచ్చట 400 కుటుంబాల జీవిత పరిస్థితులు పరిశీలించబడుచున్నవి. ఈ ప్రాంతంలో పెత్తల దాదాపు 1600 కుటుంబాలకలవు. కాలనీ యిండస్ట్రియల్ యిల్లుధ్వంసము పరిశీలించబడును. రూపాయి 1నుండి 150ల వరకు ఆదాయంగల కుటుంబాలు 300 కలవు. రు. 151 నుండి రు. 300 ల వరకు ఆదాయం కలవి 100 కుటుంబాలు కలవు.

ప్రభుత్వ కార్మిక శాఖ కార్యదర్శి మిస్టర్ అహమద్ మొహిద్దీన్ ఆ పథకపు అధ్యక్షుడు. ఆయన ప్రారంభోపన్యాసంలో, సమావేశంలో గౌ. వి. వి. రాజుకు స్వాగతమిచ్చినారు ఆయన మంత్రి పదవికి వచ్చినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపినారు. శ్రీ వి. వి. రాజు, సలహాలపై హైదరాబాదు కార్మిక పరిస్థితులు చాలా తొందరగా అభివృద్ధి చెందగలవని కార్యదర్శి తన విన్యాసం తెలిపినారు, ఇక్కడ నివసించే కుటుంబాలకు విచారణయొక్క పద్ధతి దాని ప్రాముఖ్యము వివరించడమే యీ సమావేశం యొక్క ఉద్దేశమని ఆయనచెప్పినారు. గౌ. శ్రీ వి. వి. రాజు ఉపన్యసించవలసిందిగా ఆయన ప్రార్థించినారు.

హైదరాబాదు ప్రభుత్వమంత్రి గౌ. శ్రీ వి. వి. రాజు "దేశంలో యే విధమైన పథకాల నిర్వహణకు గూడా ప్రజాసహకారం యొక్క అర్థిక పరిస్థితులే ముఖ్యమైనవి. అయితే ఈ దేశంలో కుటుంబ ఆదాయాలు చాలా కనిష్ఠ స్థాయిలో ఉన్నవి. ఆ కారణ గృహపరిస్థితులకు సంబంధించిన మూల సిద్ధాంతాలు చాలా తక్కువగానున్నవి" అని చెప్పినారు. హైదరాబాదు ఆర్థిక సంఘం ఈ పనికి పూనుకొన్నందుకు ఆయన చాలా సంతోషించినారు. ఈ ధ్యేయంతో కుటుంబాల ఏ సంగతి గూడ దాచకుండా స్పష్టంగా సాకల్యంగా చెప్పినప్పుడే యీపని సఫలం గాగలదని ఆయన అచటి సమావేశమైనవారికి సలహా చెప్పినారు. ఇపు ఫేయిదంగాని, నష్టం విధించడంగాని ఉద్దేశం లేదని హామీకిమ్మకం కలిగించినారు. ఈ పరిశోధన ద్వారా కార్మికుల జీవిత పరిస్థితుల పై కొంత ప్రకాశం కలిగింది ప్రజానీకము యొక్క కష్టములు పూర్తిగా తొలగించుటకు తప్ప ప్రభుత్వానికి వేరే ఉద్దేశం లేదని గౌ॥ మంత్రి గారు చెప్పినారు. "భారతదేశమిప్పుడు స్వతంత్రమైనది. ఎట్టి పథకాలకైనా భారతీయుల గౌరవం ధైర్యం చూపడం చాలా అవశ్యకము పథకాల యోస్పాటుకు మూల సిద్ధాంతాలు ముఖ్యావశ్యకము" అని ఆయన అన్నారు మిస్టర్ ఎ. మహమద్ మొహిద్దీన్ చూపిన సద్భావాలకు ఆయన కృతజ్ఞత తెలిపి, తన బాధ్యతలను తాను బాగా నిర్వహించడానికి ప్రయత్నం చేస్తానని సభలో సమావేశమైన వారికి వక్కరించినారు.

శ్రీ లక్ష్మీనారాయణ కనోడియా, అన్ని పేర్లు వ్యక్తిగత వృత్తిపరమైనవి. పట్టిక చాలా రహస్యంగా వుండవలసినదని వక్కరించినారు. ఇక్కడ నివసించే కుటుంబాల వివరణ సమయంలోనూ సమయం ఇచ్చి ప్రశ్నలకు సరియైన సమాధానాలిచ్చి సహకరించాలనీ విజ్ఞప్తి చేసినారు.

ఈ విచారణ ముఖ్యంగా కార్మిక వర్గాల క్షేమంకొరకు చేయబడుతున్నది. రాజకీయ విషయాలలో కాంగ్రెసులోను అర్థిక విషయాలలో హైదరాబాదు అర్థిక సంఘంలోను, సాంఘిక సంక్షేమశాఖలలో సంఘసేవా సమావేశంలోను పూర్తిగా సహకరించడం ప్రతి పౌరునికి విధియైయున్నది." అని హైదరాబాదు ఆర్థిక సంఘాధ్యక్షుడు శ్రీ యస్. యస్. సుప్తా విలువగల యీ ముఖ్య విచారణ ప్రారంభించిన దుక శ్రీ గణేశ్ లాల్ అభినందనాలు తెలిపినారు.

.. ...

రెవిన్యూబోర్డు అధికారులు

... ..

హైదరాబాదు జూన్ 12

సర్వే ఇండోబస్తు లాండ్ రెవిన్యూ శాఖ రెవిన్యూబోర్డు అధికారంలో ఉండటానికి ప్రభుత్వం సిద్ధపడు చున్నదని తెలుస్తోంది.

నూతన మంత్రివర్గం నెరవేర్చవల్సిన విధులు

దళితజాతి సంఘ ఉపాధ్యక్షుని సూచనలు

సికింద్రాబాదు, జూన్ 14:

మంత్రివర్గంలో పలువురు కాంగ్రెసు ప్రతినిధుల్ని చేర్చుకోడంతో హైద్రాబాదు ప్రభుత్వానికి ఒకనూతన వికాసం లభించింది. ఈ కాంగ్రెసు మంత్రులు మొగలీ పరిపాలనా విధానాన్ని సరిదిద్ది పరిపక్వపరచాల్సిన మహాబాధ్యత మీద వహించాల్సివుంది. అధికారుల్లో నిజాయితీ నిష్పాక్షికత్వమూ ఉంటేనే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది. అరిగిపోయిన కీల యంత్రానికేమి నష్టం కలిగిస్తుంది. చెడుపుకు పృష్ఠాన్నం చేస్తుంది? మతపాక్షికత్వమూ మతత్వమూ అధికారుల మనస్సులనుండి తొలగించి వెయ్యాలి. దేశాన్ని శిథిలం కాకుండా కాపాడాలంటే యిదే చెయ్యాల్సినపని. అధికారమందుకొనినవారికి అధికారులచేతుల్లో న్యాయంగా లిగేట్లు చూడాలి, కాబట్టే శాంతిలో ప్రతిమంత్రీ తన అధికారులకు మంత్రివర్గ పరిపాలనా విధానాన్ని గురించి సెలవిచ్చినారా లేదా అని విచారిస్తూ సలహాలివ్వడం మంచిది. ఉద్యోగుల కష్టాలు నష్టాలు తెలుసుకుంటూ వాళ్ళు దేశక్షేమానికి పనిచేసేందుకు ఉత్సాహాన్ని వాళ్ళలో సృష్టించాలి" అని హైద్రాబాదు సంస్థానదళిత జాతి సంఘ ఉపాధ్యక్షులు శ్రీ కె. ఆర్. వీరాస్వామి హైద్రాబాదు మంత్రివర్గ పునర్నిర్మాణ సందర్భంలో తమ అభిప్రాయాన్ని సూచిస్తున్నారు.

బాధ్యతానిర్వహణకు మంత్రివర్గం యేమార్గాల్లో నడవాలన్న విషయమై శ్రీ వీరాస్వామి గారిలా ప్రకటిస్తున్నారు.

"కొలువారీచట్టాన్ని అన్నివిధాలా అమలుపరచడం యీ పరిస్థితిలో అతి ముఖ్యమైన విషయం. కొలువాయిత్మ భూమిలనుండి తొలగించడం యీరోజుల్లో పరిపాటి అయింది. సాగులోనిభూమి ఒక అంగుళమైనా వ్యర్థపోకుండా ప్రభుత్వం సహకరించాలి. ఇప్పటికీ కొలువారీ భూస్వాములు వినాదాలవల్ల అక్కడక్కడ ఉన్న అనీతి కారణంగా చాలా భూమి పాడుకాకుండా మూలబడింది. కొలువారీ పట్టాన్ని అమలుజరిపి పేర్లన్ని నిర్ధారిస్తూగా శీఘ్రచాలి తొలకొలువారీ సమస్యకు దగ్గరసంబంధాన్ని కలిగిఉన్న సమస్య ఆహారసమస్య. ఈ ఆహార సమస్యను సమర్థవంతంగా పరిష్కరించాల్సి ఉంది. వృక్షాల్ని నాటించే విద్యమంతో పాటు వాళ్ళని ప్రత్యేంచేయ్యకు, కూడా ప్రారంభించబడాలని నా భావన. మనపని ప్రాజెక్టులపూర్తయ్యేవరికి చాలా కాలం పడుతుంది. అప్పటికూడా చేతులు ముడుచుకుకూర్చోలేము. సంస్థానంలో లక్షలాది ఎకరాలు బంజర్లుగా పడిఉన్నాయి. ఏమిటి సంగతని కనుక్కుంటే నీటి సరఫరా సౌకర్యాలు లేవని భూమి సంపాదించడానికి ఎన్నికష్టాలు పడ్డారో లెక్క లేదని రైతులు తెలియజేశారు. భూమిని మంజూరు చేయడంవలన మనకు మైన వివాదాల్ని పరిష్కరించడానికి భూమి వివాదాలసంస్కార సమితుల్ని ఏర్పాటు కావించాలి. సంస్థానంలో బంజర్లుగా పడిఉంటున్న భూముల్ని ప్రభుత్వ, పెంపనే స్వాధీనం పుచ్చుకొని గ్రామాల్ల సహకారంతో సాగు పనికి వీలుగా తీర్చవలసి సమాజపరం చేయాల్సి భూమిలేని పేదవారికి పంచి పెట్టాలి. ప్రతి తహసీల్ దారూ అందజేయాలి. తప్పకు లేక్కలిచ్చిన తహశీలు దారుపై కఠిన చర్యతీసుకోవాలి.

పారిశ్రామిక కార్మికులకుగృహవసతి ఎర్పాటు చేయడం విషయమై గూడా ప్రభుత్వం శ్రద్ధవహించాలి. వాళ్ళ పరిస్థితులు నానాటికీ తీసికట్టుగా తయారవుతున్నాయి. పెద్దపెద్ద లాభాలు కొట్టుతున్న మిల్లు యజమానులు ఫ్యాక్టరీ యజమానుల్ని పిలిచి కార్మికులకు గృహాలు కట్టి బాధ్యతనాళ్ళకు వదలాలి. పన్ను ఎక్కువైపోతోందని వాళ్ళు సెలవిస్తారేమో చూడాలి. పారిశ్రామిక శాంతి నెలకొనాలని ప్రభుత్వం భావిస్తున్నట్లయితే కార్మికులకు గృహసౌకర్యాలు కల్పించాలి. ఇలా ప్రభుత్వం దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యల్ని తరవాత వారీగా పరిష్కరిస్తూ దేశాభ్యుదయానికి కృషి కావించాలి."

— —

విధి నిర్వహణ మరువకండి

తమపర్యటన సందర్భంలో గ్రామీణులకు పంజాబుమంత్రుల ఉద్బోధ

రోహతక్, జూన్ 13:

హరియానా ప్రాంతంలోని గ్రామాలన్నింటికి త్వరలోనే విద్యుచ్ఛక్తిసౌకర్యం కల్పించబడుతుందని పంజాబు ప్రభుత్వ మంత్రి కప్తాన్ రంజీతసింగ్ యిక్కడికి 15 మైళ్ళ దూరంలో ఉన్న ఒక గ్రామంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ గ్రామీణులకుహామీయిచ్చాడు.

పర్యటనార్థమై వచ్చిన పంజాబు మంత్రులు రంజీత్‌సింగ్, పృథ్వీసింగులకు గ్రామీణులు హృదయపూర్వకంగా ఘనస్వాగతమిచ్చారు.

కంట్రోళ్ళు తొలగించాలనీ నీతిభీరుత్వం తగ్గించాలనీ ప్రజలు వారికి విన్నవించుకున్నారు. ప్రజల తమ బాధ్యతల్ని ధర్మాల్ని నిర్వర్తించాలని ఉద్బోధిస్తూ పంజాబుమంత్రులు కాంగ్రెసు ప్రభుత్వ, తప్పక గాంధీజీ సిద్ధాంతాల్ని కార్యరూపంలో పెట్టగలదని హామీయిచ్చారు.

కలకత్తా మెయిలు ప్రమాదకారకుల్లో ఒకని అరెస్టు

మద్రాస్ జూన్ 13

తిరువాన్కూర్ కొచ్చిన్‌లకు చెందిన కొట్టాయం గ్రామంలో పేరుగాంచిన కమ్యూనిస్టు గంగాధర మూరార్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టుచేశారు.

మార్చి 3వ తేదీరాత్రి సుళ్ళూరు పేటవద్ద జరిగిన కలకత్తా మెయిలు ప్రమాద విచారణ సందర్భంలో యీ కమ్యూనిస్టు అరెస్టు కావించ బడ్డాడు. కస్టడీలోకి తీసుకోబడ్డ యితనిపై విచారణ యింకా కొనసాగుతూ ఉంది.

రైలు బడ్డీలక్రింది ఫిష్ ప్లేట్లు తొలగింపువల్ల కలకత్తా మెయిలు ప్రమాదం సంభవించినట్లు పాఠకులకు విదితమే.

బట్టల బ్లాక్‌మార్కెట్

దర్భంగా జూన్ 12

దర్భంగా జిల్లాలో అశోకప్రదేశాల్లో వస్త్రం బ్లాక్ మార్కెటులో అమ్మబడుతున్నదని యిక్కడికి వచ్చిన వార్తలు వివరిస్తున్నాయి. ప్రజలకు కావలసిన వస్త్రం దానిమీద మూడింతి ఉన్నరేటుకు 60,80 రూపాయల ఎక్కువ కలిపి అధికధరలకు అమ్మబడుతున్నదట.

హైద్రాబాదు కో ఆపరేటివ్ కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్

టెండరు నోటీసు

1. టెండరు అంగీకరింపబడిన తేదీనుండి 1950 సంవత్సరాంతము వరకు రైల్వేస్టేషనులనుండి కార్పొరేషను గోదాములకు మరియు కార్పొరేషను గోదాములనుండి రైల్వేస్టేషనులకు, మరియు కార్పొరేషను గోదాములనుండి ఇతర గోదాములకు ఆహారధాన్యముల చేర్చుటకు హైద్రాబాదు, సికింద్రాబాదు నగర రోడ్లపై పెట్రోలు బౌటాను ట్రక్కులను నడుపుటకు నీలు టెండర్లు కావలయును.

2. 1940 లోపుగ తేది మోడల్‌ని కనీసము అరు లారీలు తమ స్వంత పేరిట "పబ్లిక్ కాంట్రాక్టు" గా రిజిస్టరు అయినవారు మాత్రమే టెండర్లు దాఖలు చేయవలయును. లారీలు కంపెనీది అయితే, కంపెని, హైద్రాబాదు ప్రభుత్వపు జాయింట్ స్టాకుకంపెని చట్టముక్రింద రిజిస్టర్ అయి, కంపెని పేరిట రిజిస్టర్ అయి టెండరులయినా:-

(a) తమవద్ద టెండరు దాఖలు చేయువలసిన ప్రస్తుత కార్పొరేషను యొక్క జిల్లాలారీకంట్రాక్టర్లు, అయితే జిల్లాలలో వారికుల లారీలు గాక పైరకపు అన్ని ఎక్కువలారీలు కలిగియుండవలయును.

(b) అవసరమైనచో ఎప్పుడైనను, ఆహారధాన్యములకు చేర్చుటకు, ఎక్కువ మర్తులు లేయే, 30 ట్రక్కులు గూడ పనిలో పెట్టుటకు సిద్ధముగా నుండవలయును.

3. రాకపోకల ఖర్చులతోసహా ఒక మైలుకు ఒక పల్లాకు కావలసిన రేటు, టెండరు దాఖలుచేయువారు తమ టెండరులో స్పష్టముగా తెలుపవలయును.

రాయితీ:- ఒక్కసారికి మూడుసేరు అనగా మొదటిలోడ్ చేయుట "ఏ" ప్రదేశము నుండి అక్కడకు, చేరుట 'బి' ప్రదేశమునకే పైకము చెల్లింపబడును. అక్కడకు అయిన 'బి' ప్రదేశమునకే తిరిగి లోడ్ అయి 'ఏ' ప్రదేశమునకు వచ్చిన వెంటనే అట్టి తిరుగు ప్రయాణమునకు చార్జి చెల్లింపబడును.

4. టెండరుఫారములు చీఫ్ అకౌంట్సు ఆఫీసర్ (హై. కా. క. కా) ఆఫీసులో ఫారము 1 కి రు. 2/- చొ॥ చెల్లించి పొందవచ్చును.

5. టెండర్లు చీఫ్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ (హై. కా. క. కా) గారికి 22 జూన్ 1950 3 గంటలలోగా చేరవట్లు పంపవలయును.

6. ప్రతి టెండరు దాఖలుచేయువారు చీఫ్ అకౌంట్సు ఆఫీసు (హై. కా. క. కా) కార్యాలయము హైద్రాబాదులో రు. 3000/- ధరావతు చెల్లించిన అట్లు పొందిన రసీదును టెండరుతో పంపవలయును. ఈ ధరావతు టెండరు అంగీకరింపబడనిచో, వాపసు చేయబడును.

7. ధరావతు రసీదు పంపనిచో టెండరు అంగీకరింపబడదు.

8. టెండరు దాఖలుచేయువారు, తమ టెండరుతో తమలారీల లిస్టేమను బుక్కులు పంపవలయును. ఇవి మున్నట్టిగట్టు రసీదులిచ్చి, టెండర్ల పరిష్కారము కాగానే ఆ బుక్కులు వాపసు చేయబడును.

9. రాకపోకల నిర్బంధములకులోనై, కార్పొరేషన్ వారిచే అంగీకరింపబడిన మార్గములను, మైలేజిని మాత్రమే అవలంబించవలయును. దీని వివరములు చీఫ్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసరు కార్యాలయము నాంపల్లి స్టేషనురోడ్డులో లభించును.

10. పైన కనపరచిన ప్రదేశముల మధ్య ఆహారధాన్యములు చేర్చుటకు కంట్రాక్టర్ల లారీలతోపాటు, ఎస్. ఎస్. ఆర్. వారి ఆర్. టి. డి. లారీలను, కేవ కార్పొరేషను వారి స్వంతలారీలను నడుపుటకు కార్పొరేషను వారి అధికారముండును.

11. ఇతర వివరములు చీఫ్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసరు (హై. కా. క. కా) కార్యాలయములో ఆఫీసువేళలలో తెలిసికోవగలరు.

12. పై షరతులనుసారమే టెండర్లు దాఖలుచేయవలయునియు, కార్పొరేషనువారు ప్రకటించని రేట్లలో టెండరు దాఖలుచేయగూడదనియు కంట్రాక్టర్లను హెచ్చరించుచున్నాము. సాధారణముగా, అంగీకరింపబడిన కంట్రాక్టర్లకు పెట్రోలు కూపన్లు సరఫరా చేయబడును. ఏలే పెట్రోలు వెల కంట్రాక్టరే భరించవలయును.

మేనేజింగ్ డైరెక్టర్.

(హై. కా. క. కా)

ఐ. రామచందర్ రావుగారు

హయిదరాబాద్ జూన్ 14

ఈ మధ్య ఉస్మానియా యూనివర్సిటికి ఎన్నికలయిన ఫుడ్ సప్లయి డిపార్టుమెంట్ జాయింట్ సెక్రటరీ ఐ. రామచందర్ రావుగారు యూనివర్సిటి కార్యాలయానికి స్వయముగా పోటీ చేయగలరని తెలుస్తున్నది.

ప్రకటన

హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో నిమ్నజాతుల విద్యార్థులకు హాస్టల్ వసతి

నగరంలో హాస్టల్ సౌకర్యాలు లేని ముల్కీ- నిమ్నజాతుల విద్యార్థులకోరకు ఒకహాస్టల్ తెరచే నిమిత్తం సూచించనైనది. కాని అది ప్రారంభించటానికి ముందు నగరంలో హాస్టల్ వసతి నిజంగా అవసరముగల విద్యార్థులసంఖ్యను గురించిన సమాచారం కావలసి వున్నది. ఈ తారీఖునుండి 15 దినాలలోపుగా యీ క్రింది వివరాలతో దరఖాస్తులు ఈ క్రింద సంతకం చేసినవారి పేర పంపవలెను.

1. పేరు
2. తండ్రి పేరు
3. జాతి [ధృవపత్రంతోపాటు]
4. ఎప్పుడూ నివాసముగా ఉండే స్వగ్రామము
5. అభ్యర్థి చదువుకొనుచుండే స్కూలు పేరు
   తరగతి పేరు
6. ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు. స్కూలుకు సంబంధించిన హాస్టల్లో వసతి దొరకజాలదని ఆ స్కూలు అధికారి యోగ్యతా పత్రిక ఉంటేనే యీ హాస్టల్లో వసతి లభించగలదు.

యం. ఏ. అబ్బాసి, సెక్రటరీ.
నిమ్నజాతుల ట్రస్టుఫండ్
ఫీనాన్సు కార్యాలయము, హైదరాబాదు

దత్తస్వీకార

మహోత్సవము

దివి. 2-6-50 శుక్రవారము శ్రీయుత హనుమంతరావు కుమారుడైన చి॥ ఇంద్రప్రకాశరావును పొద్దుటూరి పెదవీరన్న గారు తన దత్తపుత్రునిగా స్వీకరించిరి. ఈ దత్తస్వీకారము శాస్త్రీయముగా అనేక బంధుమిత్రుల ఎదుట తుల్జాభవాన్ కాచీగూడా హైద్రాబాదులో మహావైభవముగా జరిగినది

దత్తకుమారుని వచ్చిన బంధుమిత్రులు ఆశీర్వదించి అనేక బహుమతులు ఇచ్చిరి. రాజా దీనదయాల్ అండ్ సన్స్ సికిందరాబాదు వారిచే ఫోటో తీయబడి అల్పాహారవిందు చేయబడెను.

దత్తస్వీకార మహోత్సవమునకు వచ్చినవారిలో శ్రీ ముత్యాల వెంకయ్య, బల్లే జగదీశ్వరయ్య, దండు పెంటయ్య, చిదురా శ్రీనివాసులు, బూరుగు ఈశ్వరయ్య, ఇందూరి ఈశ్వరయ్య, మదూరి నారాయణ, ముత్యాల హనుమంతరావు, కే. తాతాచారి, సి. రంగాచారి, జోరవారమల్ మోతీలాల్, ముకుందదాస్ నులాని, లక్ష్మీచందుచలాని, డాక్టర్ రంగాచారి, కల్వారామయ్య, బాలాప్రసాద్ వకీలు గారలు ముఖ్యులు.

ఇట్లు
పొద్దుటూరి పెద్దవీరన్న.
బొంబాయి బట్టల దుకాణం
పాత కు బజారు సికింద్రాబాదు.

ప్రకటన

ఇందుమూలమున అభిలాష గలవారికి తెలియచేయునది ఏమనగా నా స్వంతభూమి 1100 గజములు కాచీగూడ సు బజారు బడీచావుడి ఎదురుసందులో కుమ్మరివాండ్లఇండ్ల ముందుగల కాంపౌండులోనిది అమ్మదలచినాను కావున ఎవరైన కొనదలచిన వారు ఈ క్రింది పతాపై వచ్చి సంప్రదించగలరు.

ఇట్లు
తేలీ బీర్ బల్
సికింద్రాబాదు జనరల్ బజారు
ఇంటినెంబరు 1255.

రేడియో కార్యక్రమాలు

హైదరాబాద్

జూన్ 15, గురువారం

7-0 తెలుగు వార్తలు, 7-15 ఎమ్. బాలమురళీకృష్ణ: కర్ణాటక సంగీతము, 7-40 హిందీపాఠము, 8-0 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు, 8-30 లహను కాపూరావు: శాస్త్రీయ సంగీతము, 8-50 గీత్, భజన్, రాజమణి, 9-0 ఉర్దూలో వార్తలు, 9-15 లహను కాపూరావు. శాస్త్రీయ సంగీతము, 12-30 మంగళగౌరి కార్డులు, 12-50 మహారాష్ట్రమున వార్తలు, 1-0 తుమ్రీయా రికార్డులు' 1.10 సాయంసంధ్య రికార్డులు, 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 వయోలిన్ రికార్డులు, 1 50 తెలుగువార్తలు, 5-0 లహను కాపూరావు. శాస్త్రీయ సంగీతము, 5.15 గీత్: రాజమణి, 5-30 మహారాష్ట్రమున వార్తలు 6.0 ఆంగ్లమున వార్తలు, 6-15 స్థానిక ప్రకటనలు, 6-20 తుమ్రీ:లహను కాపూరావు, 6-30 గ్రామసీమ, శ్రీలక్ష్మి కార్యక్రమము, ఎన్నవి మానహీనులు. జాతీర, రచన: కె ఆర్. కృష్ణగోపాల్ నీతిపద్య పఠనము, యుగళగీతం: ఛాయాదేవి, సెల్వరాజ్, 7-0 తెలుగున వార్తలు, 7-15 గ్రామసీమ, హైదరాబాదులో కుటీర పరిశ్రమలు: కుటీర పరిశ్రమలలో ఇబ్బందులు- చర్చ, గీతాలు: ఛాయాదేవి, సెల్వరాజ్, విశేషాలు, 7-45 కన్నడమున వార్తలు, 8-0 ఉర్దూలో వార్తలు, 8-15 అధునిక జీవిత విమర్శ: బహుదృష్టి రాహిత్యము. ప్రసంగము, డి. వెంకటరమణాచారి, 8-30 పర్షు అచ్- ఉర్దూలోరూపకము, కాశ్మీరీలాల్ జాకిత, 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీలో వార్తలు, 9.30 ఎమ్. బాలమురళీకృష్ణ: కర్ణాటక సంగీతము, 10-30 ప్రసారకముక్తి.

రానీగంజ్ బోయిన్‌పల్లి రూట్

అరగంట వ్యవధితో అదనంగా రెండు ట్రిప్పులు రానీగంజ్ బోయిన్‌పల్లిరూటు పై ఏర్పాటు చేయబడినవి. ఇవి రానీగంజ్ నుండి 22.15 మరియు 22-45 గంటలకు బయలుదేరును. బోయిన్‌పల్లి నుండి 22-30 మరియు 23.00 గంటలకు తిరిగి వస్తాయి.

చిలకలగూడాలో బహిరంగ సభ

పాంథీక సేవా సంఘం వార్డు 1 నిరేంద్రబాదు ఆధ్వర్యంలో 18 తేదీ ఉదయం పదిగంటలకు చిలకల గూడా ఇమామ్ టాకీస్‌లో శ్రీమతి వెల్లోడి నీతి మణి అధ్యక్షతన బహిరంగ సభ జరుగుతుంది.

ఉస్మాన్‌గంజ్ ధరలు

భగవాన్‌దాస్ అగర్‌వాల

తేది 14-6-50	రూ.అ.పై
బియ్యం	93-120
కందులు	44-12-48
ఎర్రకందులు	44-8
పెసలు	52-5
మినుములు	57.59-11
అలసలు	48-4
శనగలు	55
తిలలు	37-8
ఆముదాలు	
వేరుశెనగ	85-127
మిర్చి	260.350
దంతపండు	40-50
కర్రపుడి	
ఉల్లిగడ్డ	8-10
ఎర్రగడ్డ (12 కేజీ)	4-4-
జీలకర్ర	58.60
పత్తి	108-125
ఇలాచిపలుకు చిన్నది	
ఇలాచిపలుకు పెద్దది	
అల్లం	61.12
ఆముదం	14-0
నూనె (12 కేజీ)	21.8 21.10
పెద్దకందిపప్పు	62-65
చిన్నకందిపప్పు	58-60
మినపప్పు	80-82
పెసరపప్పు	71-7
శనగపప్పు	73-77
అంపపప్పు	69.60
పొంగులు	17.17-8
ధనియాలు	25-26
నెయ్యి	150-165

ఈ ప్రకారము యీరోజు అమ్మిన ధరలు వ్రాయబడినవి. గిడ్డంగివర్తకులు సంపదచ్చును తెప్పించుకోవచ్చును.

విద్యార్థులపట్ల కమ్యూనల్ జి. వో

శ్రీమతి చంపకం దరఖాస్తు విచారణ జులై 10 కి వాయిదా

మద్రాస్, జూన్ 13

మెడికల్ కళాశాలలో కమ్యూనల్ జి. వో ప్రకారం విద్యార్థిని జేర్చకోడం విషయమై మద్రాసు ప్రభుత్వంమీద శ్రీమతి చంపకం దొరైరాజన్ అనే విద్యార్థిని పెట్టిన అభియోగ విచారణ జూలై 10కి వాయిదా వేయబడింది.

ప్రభుత్వం తరపున వకీలుచేస్తున్న అడ్వకేటు జనరల్ తిరుగు అభిడవిట్ దాఖలు చేయడానికి రెండువారాల సమయం చేవాలన్నాడు. ఇది అతిముఖ్యమైన విషయం గనుక హైకోర్టు ఫుల్ బెంచికి యీ విచారణ నిర్వహణ వదిలితే బాగుంటుందని అడ్వకేట్ జనరల్ సూచన.

ఈ విషయమై శ్యామమూర్తి బక్షీ రహ్మాన్ సయీద్ ఇలా అన్నారు:

ఇంతవరకూ జరుగుతున్నట్లుగా మద్రాసు మెడికల్ కళాశాలలో సీట్లు ఫలానా విభాగాల వారికి కేటాయించడానికి ప్రభుత్వానికి హక్కుకలదా అన్న ప్రధానసమస్య ఉత్పన్నమైంది. అలాటి విభాగాలన్నట్లయితే అది ప్రభుత్వం చేసిన పనులకు న్యాయ విమర్శకు వదలాల్సి ఉంటుంది. ఇలా జరపడం 'రాజ్యాంగ ప్రణాళిక 15 వ సెక్షనుకు వ్యతిరేకమా కాదా అన్న విషయం తేల్చాలి. ఈ విషయాన్ని ప్రధాన న్యాయమూర్తి తీర్చితే బాగుంటుంది. ఇది ప్రభుత్వ పక్షము ప్రవర్తనకు సంబంధించిన ప్రధాన సమస్య గనుక జూలై 10 కి విచారణ వాయిదా వేస్తున్నాను.''

బెంగాల్ తుఫాన్ దెబ్బ ఫలితం

తొమ్మిదివందల గ్రామాలు తుడిచిపెట్టబడాయి

కలకత్తా జూన్ 13

శనివారంనాడు బెంగాల్ మీదుగా వీచిన తుఫానుగాలికి ఫలితంగా మిడినాపూర్‌లోని కాలియాఘాయ్, బ్రహ్మచారి నదులు పొంగి 900 గ్రామాలు మునిగిపోయాయి.

దీనివల్ల రిపేలకటుంబాలు దెబ్బతిన్నాయి. 500 మంది పూర్తిగా నిరాశ్రయులయ్యారు. ఇంతవరకూ ప్రాణనష్టం లేనట్లు తెలియలేదు. పశునష్టం అమితంగా జరిగింది.

.....

జాగిరార్ - పటేలు పోరాటం

ఒకరి మరణం రెండు గృహాలు భస్మీభూతం

ఇందోర్, జూన్ 13

గిర్దుజిల్లా పమతూ గ్రామానికి చెందిన పటేలుపటేలువర్గానికీ జాగీర్దారుజాగీర్దారువర్గానికీ మధ్య జరిగినపోరాట ఫలితంగా ఒకవ్యక్తి కాల్చివేయబడ్డాడు, మరి రెండు గృహాలు భస్మీపటలం కావించబడ్డాయి.

జిల్లా మేజస్ట్రేటు సమాచారల విని సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్ళి పరిస్థితుల్ని అదుపులోనికి తీసుకువచ్చాడు.

కాంగ్రెసు అధఃపతిత మౌతోంది

యు. పి. పీపుల్స్ కాంగ్రెసు ఉపాధ్యక్షుని విమర్శ

లక్నో జూన్ 13

"కాంగ్రెసుసంస్థ తనరాజకీయ విలువను పోగొట్టుకున్న కారణంగా తేమ కాంగ్రెసునుండి యివతలికివచ్చాం. కాంగ్రెసల్లా ప్రస్తుతం అవినీతి అధికారవ్యామోహం, నిరంకుశత్వం, అసమర్థులకు అతుకట్టయింది" అని నూతనంగా ఏర్పాటు చేయబడ్డ పీపుల్స్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు గోపాల్ నారాయణ సెక్సేనా యు పి. ప్రభుత్వ ఆర్థికమంత్రి సి. బి. గుప్త విమర్శను ప్రతిసమాధానమిస్తూ ఉద్ఘాటించాడు.

విప్లవవర్గం తనపైచేసిన ఆరోపణలనుగురించి యు. పి. లెజిస్లేచర్ శాయకుడు శ్రీ పంత్ ఒక విచారణ జరిపినట్లు శ్రీ గుప్తా చేసిన ప్రకటనను ఎత్తుకొని కతమే నెలలోనే కాంగ్రెసు అధ్యక్షుడు విచారణ జరుపవలసిందిగా కోరాడు. సరే విచారణ జరిగిందే అనుకుందాం మరి గుప్తాకు ఏమిశిక్ష విధించబడింది? అని శ్రీ సెక్సేనా ప్రశ్నించాడు.

కాంగ్రెసు గొప్పతనానికి యిటీవలి ఉప ఎన్నికల విజయాలు చూపిస్తున్నారు ఒకచోట 67వంతులు మరోచోట 63 వంతులు సీట్లుపట్టి కాంగ్రెసు గెలిచింది

ఈ మాత్రానికే కాంగ్రెసు ప్రజల పార్టీ అవవచ్చునా? ఇక వ్యతిరేకులు ఎక్కువవుతున్నకొద్దీ కాంగ్రెసు ఈ మాత్రం సీట్లు సంపాదించడానికే అనేక తిప్పలు పడాల్సివచ్చింది. ఇలా అధఃపతనానికి దారితీసేపద్ధతిలో కాంగ్రెసు ఎన్నాళ్ళో నిలవదు" అనికూడా యీ సందర్భంలో సెక్సేనా అన్నాడు.

శ్రీ గుప్తా తన పదవికి రాజీనామా యిచ్చి తిరిగి తన నియోజక వర్గంలో తనతోపాటు పోటీచేయాలని సెక్సేనా ఛాలెంజ్ చేశాడు.

ఆదిలాబాద్ జిల్లా కొండజాతుల సభ

హైదరాబాదు జూన్ 14

ఆదిలాబాద్ జిల్లాలోని 30 గ్రామాలకు చెందిన కొండ ప్రాంతాల ప్రజల కన్వాల్ తాలూకా జన్వాడ్లలో జూన్ 9వ తేదీనాడు సమావేశమైనారు. కాంగ్రెస్ వాది అగు రాజారామ్ గోండ్ ఈ సభకు అధ్యక్షత వహించాడు.

ఆదిలాబాదు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఏ. ఆశన్న ఈ ఆటవిక ప్రాంతీయులకు భారతీయుల స్వాతంత్ర్యం ఎలా పొందినది తెలిపి స్వాతంత్ర్య రక్షణకై అంతా పూనుకోవాలని అన్నారు. అధికారాభివృద్ధికై పాటుపడాలని మరి పామరత్వాన్ని పెంపొందించాలని అన్నారు. ఇంకా ఈ సభలో ఉత్తమ్ రావు మాంద్యే మొదలగువారు ప్రసంగించిన తర్వాత గోండులు న్యాయం చేసారు అనైన సమావేశం ముగిసినది.

కాంగ్రెస్ నాయకులు గోండులు మొదలగు ఆటవికప్రజలకలసి వారిసామాజిక విద్యావిషయాలు అభివృద్ధిపరిచేందుకు పాటుపడుతారు. ప్రభుత్వం తమ పిల్లల విద్యాభివృద్ధికై కేటాయించబడుతున్నదన్న విషయాన్ని వీరు గమనించారు కాని ఆదిలాబాదులో వీరికి ఉన్నత విద్యకై తగిన ఏర్పాటు చేయబడలేదు. ఆదిలాబాదులో వీరికొరకై ఒక హాస్టలును తెరవాలని కోరారు.

అద్భుత శక్తిగల వ్యక్తి

ప్రొఫెసర్ బి. దాసయోగి దమ్ము, మూర్ఛ, పక్షవాతము, కీళ్ళనొప్పులు, శరీరము శుష్కించుట - కాళ్ళు చేతులు కంపించుట మరియు స్త్రీ పురుషులవ్యాధులు గ్యారంటీగా కుదుర్చెదరు. ముఖ్యముగా దమ్ము - మూర్ఛ రోగములు ఒకదినముననే కుదుర్చెదరు.

ట్రీస బాల్ ద్వారా మీ జీవిత సమస్యల విడదీతురు

సంప్రదింపు వేళ:- ఉదయము 8 నుండి 12 సాయంత్రం 3నుండి 6వరకు

గది నం. 3 రంగ్‌మహల్ హోటల్
త్రూప్ బజారు — హైద్రాబాదు- ద.

హరాజు

18 జూన్ 1950 ఆదివారము 4-30 గంటలు సాయంత్రము ఆలుగడ్డ భావి వీధిలో, దోసాబాయి ఇంటి ప్రక్కన, ఎన్.ఎన్. రైల్వే జెనరల్ స్టోర్ [డిపో]కు ఎదురుగా, రోడ్డుపైన నెలకు రు. 80/- ల కిరాయ గలది ధర నిర్ణయము లేనియే హరాజు చేయబడును. భావి, షాబాదు బండలు గలవు. రిజిస్టరి తరువాత కబ్జా ఇవ్వబడును.

ముజఫ్ఫర్ ఖాదిరి, ఆక్షనీర్లు
నిజాంపాహి రోడ్డు
[అల్లయిడ్]

విద్యాసంస్థల పేరిట మోసం

'దొంగ సర్టిఫికెట్ల పట్ల జాగ్రత్త' అన్ని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

మద్రాస్, జూన్ 13

ఉద్యోగాల నిమిత్తం దొంగ సర్టిఫికెట్లనిచ్చే కొన్ని దొంగ విద్యాసంస్థలు మోసాన్ని ఆధారం చేసుకొని పనిచేస్తున్న విషయమై అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తూ కేంద్రం నుండి ఒక ఆదేశం వేరింది. ఈ మోసపు విద్యాసంస్థలు కొన్ని కొన్ని విశ్వవిద్యాలయాల డిగ్రీలకు సర్టిఫికెట్లు యిస్తున్నాయట.

ఈ విషయమై జాగ్రత్త వహిస్తూ విద్యార్థులుగాని ఉద్యోగస్థులుగాని ప్రభుత్వానికి పంపే సర్టిఫికెట్లు పరిశీలించాలనీ అటువంటి విద్యాసంస్థలు పరిశీలించేటట్లు ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు యీ ఆదేశంలో కేంద్రం ఉత్తర్వులు పంపింది.

ఖుతుబ్ మీనార్

కాత్తఢిల్లీ, జూన్ 14

ఢిల్లీకి దాదాపు 11 మైళ్ళ దూరంలో గల ఖుతుబ్ మీనార్ ప్రజలకొరకై మూసివేయబడింది. దీని ఇనుప కడాలను నిన్న టి దినం పోలీసువారు మూసివేసారు.

తుదిరూపంగా మూసివేయడానికి గల కారణం తుమధ్య దానిపైనుండి క్రింద మూలి చాలా మంది అక్కడక్కడ పాటు పడుతున్నారు. కొద్ది నెలలనుండి కొందరు బాలబాలికలు ఈ విధంగా ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు గలిగినవి.

రేషన్ వస్తువుల ఖరీదు

కాత్తఢిల్లీ, జూన్ 14

ఢిల్లీనగరంలో రేషన్ వస్తువుల ధరలు బ్లాక్ మార్కెటులో చాలా విపరీతంగా ఉన్నాయని సివిల్ సప్లయిస్ డైరెక్టర్ పత్రికా సమావేశంలో వెల్లడి చేసాడు. ఈ మధ్య ఢిల్లీలో బ్లాక్ మార్కెటు నందు పంచదార ఖరీదు 70 రూపాయలట.

విదేశీ యాత్రికుల కోసం ప్రభుత్వ కృషి

బొంబాయి, జూన్ 13

భారత ప్రభుత్వ రైల్వే పరిశోధనాశాఖ కార్యదర్శి కె. యన్. సుబ్బరాయన్ అమెరికా యాత్రిక ప్రచారసమితితో చర్చలు సలిపారు. ఈ సమితిలో అమెరికన్ ఎక్స్‌ప్రెస్, ట్రాన్స్‌పరల్డ్ ఎయిర్ లైన్, పాన్ అమెరికన్ ఎయిర్ లైన్, థామస్ కుక్ అండ్ సన్స్ సంస్థల ప్రతినిధులున్నారు. ఈవర్షాలు ప్రాంతీయ టూరిస్టు కార్యాలయంలో జరిగాయి డాలర్ ప్రాంతాలనుండి యిల్యాంగా అమెరికానుండి విదేశీ యాత్రికుల్ని రప్పించడం ఎలాగో యీసమావేశంలో చర్చించబడింది

విదేశాలనుండి యాత్రికుల్ని ఆకర్షించడానికి పాస్‌పోర్టులు సంపాదించడం మొదలయిన విషయాల్లో ఉన్న కష్టాల్ని తొలగించాలని యీప్రచారసమితి సభ్యులు తెలియబరిచారు.

వివిధ హోటళ్ళలో సౌకర్యాలను ఒకే ఫాయిలో కల్పించి సంసిద్ధంగా ఉంచడానికి యీ కార్యదర్శి అనేక హోటళ్ళ ప్రతినిధుల్ని కూడా కలుసుకొనుచున్నారు.

తుఫాను ఫలితాలు

ఇదొక నిర్వాసిత పునరావాస కార్యక్రమం

కలకత్తా, జూన్ 13:

అమిత వర్షాల కారణంగా డార్జిలింగ్‌లో భూములు చాలావరకు బీటలు పారిపోయాయి. 25 మైళ్ళమేరకు నీటి పట్టు మయ్యాయి. 13 గురు మృతి చెందారు. మిలటరీ సహాయంతో నిర్వాసులకు సహాయం సమకూర్చబడుతున్నది. ఈ వర్షాలతో తంతి సౌకర్యాలు భగ్నమయ్యాయి.

వర్షాలు అమితమై నదులు పొంగడం వల్ల అస్సాం రాష్ట్రంలో రైలు మరియు చాలా ప్రమాదస్థితిలో ఉన్నందున రైలు కదలకు నిలిపివేయబడ్డాయి.

భూముల సర్వే

నికరపు పంటను గురించి మద్రాసు ప్రభుత్వం స్టాటిస్టిక్స్ సేకరణ

మద్రాస్, జూన్ 13

మంచివిత్తనాలు, ఫెర్టిలైజర్లు, ఎరువులు మొదలైన వ్యవసాయపు సౌకర్యాలను నియోగించుకున్న పొలాల్లో పంట ఎలా ఉంటుందీ అని ఉపయోగించని పొలాల్లో పంట యెలా ఉంటుంది సమీక్షించడానికి మద్రాసు ప్రభుత్వం అనేక జిల్లాలో ఫీల్డు సర్వేలు కావించబడుతున్నది.

ఈ సర్వే పరిశీలనం పంటే భూములకే వర్తిస్తుంది. తిరుచినాపూడు, తిరునెల్వేలి, దక్షిణకార్కాటు, నెల్లూరు, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరులలోని 43 తాలూకాలలో యీ సర్వే అమలు జరుపబడుతుంది.

డిక్సన్ కార్యక్రమంలో అనిర్ధిష్టత

శ్రీనగర్, జూన్ 13

యూనో మధ్యవర్తి సర్ మీనన్ డిక్సన్ యీనాటికి సంయుక్త రాజ్యసమితి పైనిక పరిశీలకులతో సహా ప్రత్యేక విమానంలో పూంచ్ వెళ్ళాడు. అక్కడ ఒక రోజు ఉండి యుద్ధవిరమణ రేఖదాటి అజాద్ కాశ్మీర్ ప్రాంతంలో రెండురోజులు పర్యటిస్తాడు.

తిరిగి శ్రీనగర్ వచ్చి ఒక విశ్రాంతి చేస్తాడనేది యింకా తేలలేదు. బహుశా న్యూఢిల్లీ, కరాచీలు వెళ్ళి తిరిగి సంప్రదింపులు జరుపుతాడని భావించబడుతోంది.

ఇరుప్రభుత్వాలు తిరిగి స్వదేశాలకు చేరుకున్నాక డిక్సన్ కరాచీ వెళ్ళవచ్చునని సంయుక్తరాజ్యసమితి వర్గాలవారు అంటున్నారు.

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

ఆరోగ్య పరీక్షలలో వనస్పతి జయముపొందినది!

శాస్త్రజ్ఞులయొక్క అనుకూలమైన రిపోర్టు

ఆహార, వ్యవసాయ మంత్రి యదార్థములను తెలియజేయుచున్నారు

వనస్పతి నింత ఆరోగ్యకరమైనదో నిస్సందేహముగా నిర్ణయించేటందుకై ప్రఖ్యాతిచెందిన ఈ పదార్థమును పరీక్షజేసి తమ అభిప్రాయములను తెలుపుటకు ప్రసిద్ధికెక్కిన శాస్త్రజ్ఞులను కొంతమందిని గవర్నమెంటువారు నియమించారు. దగ్గరదగ్గరగా మూడు సంవత్సరములు పరీక్షలు జరిపినతరువాత ఈ శాస్త్రజ్ఞులు తమ రిపోర్టును గవర్నమెంటుకు అందజేసారు. 1949 డిసెంబర్ 8వ తేదీని ఆహార, వ్యవసాయ మంత్రి గౌరవనీయులైన శ్రీ జైరామ్‌దాస్ దౌలత్‌రామ్‌గారు పార్లమెంటులో ఈ రిపోర్టును చదివారు. ఈ రిపోర్టులోని ముఖ్యాంశములేవంటే

(1) నాలుగు వేరువేరు స్థలములలో మూడుతరాల ఎలుకలమీద పరీక్షలు జరిపారు,

(2) అదే సమయములో నాలుగు వేరువేరు స్థలములలో మనుష్యులచే వనస్పతిని తినిపించారు,

(3) వనస్పతి పుష్టికరమైనదనియును, ఆరోగ్యకరమైనదనియును తుట్టతుదకు నిష్కర్షగా తేలినది.

వనస్పతి ఆరోగ్యకరమైనదని చాటించాలని కౌన్సిలు సిఫారసు చేసింది

వనస్పతివిషయమై న్యాయముగాని తప్పు అభిప్రాయమును గలిగియుండుటను కౌన్సిల్ ఆఫ్ సైన్టిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ యొక్క కమిటి ఇటీవల ఆక్షేపించింది. ఈ కౌన్సిల్ యాజమాన్యముక్రింద శాస్త్రజ్ఞులు పరీక్షలు జరుపగా అనుకూల ఫలితములను తగినవిధముగా చాటించవలెనని అది సిఫారసుచేసింది. 1950 మార్చ్ 20వ తేదీని ఈ కౌన్సిల్ యొక్క బోర్డు దాని కమిటీయొక్క సిఫారసును గుర్తించి తమ సమ్మతమును తెలియజేసింది.

ఈ విషయమై సందేహముండడానికి వీలులేదు: వనస్పతి పూర్తిగా శుద్ధమైంది. ఆరోగ్యకరమైన ఈ క్రొవ్వుపదార్థము మనకవసరము. అక్షలకొలది ఇండ్లు, సైన్యము, వైద్యశాలలు మరియు ఇతర సంస్థలలో అది వాడబడుచున్నది —నెయ్యి దొరికినట్లయితే వీరు ఇంత ఎక్కువనేతిని వాడుదురు. వనస్పతి గవర్నమెంటువారి నియమములను ఖచ్చితముగా అనుసరించి తయారుచేయబడినది. అది ఎల్లప్పుడు నిర్మలముగాను, శుద్ధముగాను ఉండును. అది నూనెకంటె ఇంత ఎక్కువకాలము క్రొత్తగాను, చాల పదార్థములను వండుటకు ఇంత ఎక్కువ అనుకూలముగాను ఉండును.

వనస్పతి అవసరము

ది వనస్పతి మేన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియావారిచే ప్రచురింపబడినది

Edited rinted Publicheb by N. Narotham Beddy M. A for the golkonda Pdulsitions golkonda Press Hyd

VMA. 10-86 TL